# మానేరు జనత ®

తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక

12.4.2026 ఆదివారం Sunday | సంపుటి (Volume): 10 సంచిక (Issue) : 352 | పేజీలు : 8 Pages : 8 | వెల : 2 | Published from : Karimnagar



సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ, నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..

శుభాకాంక్షలు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్


## పంజాబ్ చేతిలో రైజర్స్ ఓటమి





# దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

## దక్షిణాది రాష్ట్రాలను బలహీన పరచే కుట్ర

- నియోజకవర్గాల పునర్విభజనలో అంతరం
- 2011 జనాభా లెక్కల ఆధారంగా పునర్విభజన సరికాదు
- 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్ర వద్ద పెండింగ్
- బీసీ సబ్ ప్లాన్ అంశంపై ఆలోచన చేస్తాం
- రవీంద్రభారతిలో పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల్లో డిప్యూటీ భట్టి

**జనతా న్యూస్, హైదరాబాద్ :** కుల గణన చేస్తామని ప్రకటించిన కేంద్రం ఆ లెక్కలు పరిగణలోకి తీసుకోకుండా 2011 జనాభా లెక్కల ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది రాష్ట్రాల ఉనికే ప్రశ్నార్థకంగా మారుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. శనివారం ఆయన రవీంద్ర భారతి తో ఏర్పాటు చేసిన మహాత్మా పూలే ద్విశతాబ్ది జయంతి వేడుకల సందర్భంగా

మిగతా 2 లో



### పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ నివాళి

న్యూఢిల్లీ : మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులు అర్పించారు. ఢిల్లీలోని నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమహనీయుడి ఔన్నత్యాన్ని గుర్తు చేసుకున్నారు. జ్యోతిరావు పూలే చిత్రపటానికి ఎంపీ మల్లు రవి కూడా నివాళులు అర్పించారు.



# గాడినపడ్డ శాంతి చర్చలు



- 'ఇస్లామాబాద్ చర్చల్లో ఫీల్డ్ మార్షల్ జనరల్ అసీం మునీర్ దే కీలక పాత్ర
- ఇరాన్ ప్రతినిధి బృందంతో సైనిక దుస్తుల్లో
- అమెరికా బృందానికి సూట్లో స్వాగతం
- జేడీ వాన్స్ విమానానికి జెట్ ఫైటర్ల రక్షణ
- పాక్ గగనతలంలో అనూహ్య ఘటన
- పాక్ ప్రధానితో అమెరికా ఉపాధ్యక్షుడు భేటీ
- మరోవంక ఇరాన్ బృందమూ సమావేశం
- అమెరికా వైపుకి అతిపెద్ద ఖాళీ ట్యాంకర్లు
- ఆయిల్, గ్యాస్ లోడ్ చేసుకోవడానికి రాక
- హోర్ముజ్ జలసంధి క్లియర్ చేస్తున్నాం.. సీమైన్లను తొలగిస్తున్నాం: ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్ట్
- లెబనాన్‌పై ఇజ్రాయెల్ దాడి.. పది మంది మృతి
- 14న ఇజ్రాయెల్-లెబనాన్ భేటీ

వివరాలు 4 లో..

ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ల మధ్య యుద్ధనివారణ కోసం పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్లో శాంతి చర్చలు శనివారం సాయంత్రం మొదలైన నేపథ్యంలో ఇరుపక్షాల నుంచి ఒత్తిడి వ్యూహాలు ఊపందుకున్నాయి. దీనికి నాందిగా ఇరాన్ ప్రతినిధుల బృందం తాము వచ్చిన విమానంలో అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో మరణించిన విద్యార్థుల ఫోటోలు, స్కూల్ బ్యాగులు, పుష్పగుచ్ఛాలను విమానం ముందు సీట్ల ఉంచింది. ప్రపంచానికి మానవీయ సందేశాన్ని ఇచ్చింది.

### హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

కాల్పుల విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

# ఎప్పుడు ఎన్నికలొచ్చినా.. అవి కేసీఆర్ ఎన్నికలే



- కేసీఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు
- అనేక హామీలతో కొట్టుకుంటున్న రేవంత్
- నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం
- ఇబ్రహీంపట్నం కార్యకార్యర్తల భేటీలో కేటీఆర్

ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు.

03

### పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన

సందర్శించిన హరీష్ రావు



# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

- అందుకు బీజేపీపై దాడులకు తెగిస్తున్నారు
- బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.



### మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి

పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ

### అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

భారీ బందోబస్తు మధ్య ఆక్రమణ కూల్చివేత



.. వివరాలు 2లో

### నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

అధికారికంగా ప్రకటించిన బోర్డు



.. వివరాలు 2లో

# వర్ణవివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహానుభావుడు

## పూలే జయంతి సందర్భంగా కెసిఆర్ ఘన నివాళి



**హైదరాబాద్,ఏప్రిల్11 :** వర్ణ వివక్షకు వ్యతిరేకంగా తన జీవితకాలం పోరాడిన భారతదేశ సామాజిక విప్లవకారుడు, సమ సమాజ స్థాపన మార్గదర్శి, మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన జాతికి చేసిన సేవలను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్మరించుకున్నారు. భారత సమాజంలో వర్ణ, కుల లింగ వివక్షతను రూపుమాపి, సామాజిక న్యాయం దక్కాలని పోరాడిన దార్శనికుడు మహాత్మా పూలే అని కొనియాడారు. సబ్బండ వర్ణాలు సామాజిక ఆర్థిక రంగాల్లో ముందడుగు వేయాలంటే విద్య ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని చెప్పిన జ్యోతిరావు పూలే ఆశయాలు ఎల్లకాలం ఆచరణీయ-ంమైనవని కేసీఆర్ తెలిపారు. తన భార్య సావిత్రి బాయి పూలేకు చదువు నేర్పించి మరీ, చదువు నిరాకరించబడిన భారత మహిళకు విద్య నేర్పాలనే ధృఢ సంకల్పాన్ని అనేక కష్ట నష్టాల నడుమ అమలు చేసిన, మహిళాభ్యుదయ మార్గదర్శి మహాత్మా పూలే అని కొనియాడారు. పూలే ఆశయాలను నిజం చేస్తూ, తన పదేండ్ల ప్రగతి పాలనలో, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం సబ్బండ కులాల అభ్యున్నతి కోసం అమలు చేసి ఫలితాలను సాధించిన పలు రకాల పథకాలను కార్యాచరణను కేసీఆర్ గుర్తు చేసుకున్నారు. సాగునీరు, విద్యుత్, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలు అమలు చేసి వ్యవసాయ రంగాన్ని పటిష్టపరిచామని తెలిపారు. పలు వృత్తికులాలను ప్రోత్సహిస్తూ గొర్రెల పెంపకం, చేపల పంపిణీ, నేతన్నకు చేయూత వంటి పథకాలను అమలు చేయడం ద్వారా నూటికి తొంభైశాతంగా ఉన్న దళిత బహుజన కులాలు ఆర్థికంగా నిలదొక్కుకున్నాయని తెలిపారు. తద్వారా, తెలంగాణ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవనం జరిగిందని అన్నారు. ఆసరా ఫించన్లు, బీసీ బంధు వంటి బహుజన సంక్షేమ పథకాల అమలు ద్వారా, వెనకబడి ఉన్న సబ్బండ కులాలను ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. బీసీ కులాల విద్యకోసం ప్రత్యేక రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఏర్పాటు చేసి వారికి అంతర్జాతీయ స్థాయి విద్యనందించినామని కేసీఆర్ తెలిపారు. బీసీ బిడ్డల భవిష్యత్తు తరాల ప్రయోజనాలను నెరవేర్చేందుకు రాష్ట్ర రాజధాని నగరం హైద్రాబాద్ లో ఆత్మగౌరవ భవన నిర్మాణాల కోసం, అత్యంత విలువైన స్థలాలను, నిర్మాణ నిధులను,బీసీ కుల సంఘాలకు కేటాయించినామని తెలిపారు. బీసీ కులాల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పూలే ఆశయాలకు అనుగుణంగా తాము గత ప్రభుత్వంలో అమలులోకి తెచ్చిన ప్రగతి కార్యాచరణను చిత్తశుద్ధితో కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. తద్వారా మాత్రమే మహాత్మాపూలేకు మనం ఘన నివాళి అర్పించిన వారమవుతామని కేసీఆర్ స్పష్టం చేశారు.

# న్యాయవాదికి బెదరింపులు

## గాయని మంగ్లీ తదితరులపై కేసు

**హైదరాబాద్,ఏప్రిల్11 :** తెలుగు రాష్ట్రాల్లో ఫోక్ సాంగ్స్‌తో విశేష గుర్తింపు తెచ్చుకున్న ప్రముఖ గాయని మంగ్లీ ఇప్పుడు వివాదంలో చిక్కుకున్నారు. పెట్టుబడుల పేరుతో డబ్బులు సేకరించి మోసం చేయడం, అలాగే న్యాయవాదిని బెదిరించడం వంటి ఆరోపణలపై ఆమెపై కేసు నమోదవడం సంచలనంగా మారింది. పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఈ కేసు ప్రకారం, మంగ్లీ, ఆమె సోదరుడు శివ మరియు మరికొంత మంది కలిసి సుమారు 100 మంది నుంచి భారీ మొత్తంలో నిధులు సేకరించినట్లు ఆరోపణలు ఉన్నాయి. వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు ఇస్తామని నమ్మించి ఈ డబ్బులు తీసుకున్నట్లు బాధితులు తెలిపారు. అయితే, కాలం గడుస్తున్నా ఎటువంటి లాభాలు ఇవ్వకపోవడం మాత్రమే కాకుండా, పెట్టుబడిగా ఇచ్చిన అసలు డబ్బును కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. దీంతో వారు ఆందోళన చెందుతూ న్యాయం కోసం న్యాయవాది సుబ్బారావును ఆశ్రయించారు. ఈ వ్యవహారంలో న్యాయవాది జోక్యం చేసుకోవడంతో వివాదం మరింత ముదిరింది. బాధితుల తరపున డబ్బులు తిరిగి ఇవ్వాలని నిలదీయగా, మంగ్లీ మరియు ఆమె బృందం నుంచి బెదిరింపులు వచ్చాయని సుబ్బారావు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇంకా, ఈ కేసులో దర్శకుడు వేణు ఊడుగుల పేరు కూడా వెలుగులోకి రావడం గమనార్హం. మంగ్లీ, శివ, వేణు ఊడుగుల కలిసి ఫోన్ ద్వారా తీవ్రంగా బెదిరించారని, తనను యాక్సిడెంట్ చేయించి చంపేస్తామని హెచ్చరించారని న్యాయవాది ఆరోపించారు. ఈ నేపథ్యంలో తనకు ప్రాణహాని ఉందని పేర్కొంటూ పోలీసుల వద్ద రక్షణ కోరారు. ఫిర్యాదును స్వీకరించిన పోలీసులు ప్రాథమిక విచారణ చేపట్టి, మంగ్లీ, శివ, వేణు ఊడుగుల మరియు ఇతరులపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు ప్రారంభించారు.వరుస హిట్ పాటలతో కెరీర్‌లో దూసుకుపోతున్న మంగ్లీపై ఈ తరహా ఆరోపణలు రావడం సినీ, సంగీత రంగాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ కేసులో నిజానిజాలు ఏవో దర్యాప్తులో తేలాల్సి ఉంది. కాగా, తన పాటలతో మంచి ఫేమ్ అందిపుచ్చుకున్న మంగ్లీ వివాదాలతో ఇమేజ్ బ్యాడ్ చేసుకుంటుంది.

# నేడు ఇంటర్ ఫలితాలు విడుదల

## అధికారికంగా ప్రకటించిన బోర్డు

**హైదరాబాద్,ఏప్రిల్11 :** తెలంగాణ ఇంటర్ పరీక్ష ఫలితాల విడుదలకు రంగం సిద్ధమైంది. ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల ఫలితాలను ఆదివారం విడుదల చేయనున్నట్లు ఇంటర్ బోర్డు అధికారికంగా ప్రకటించింది. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ ఫలితాలు విడుదల కానున్నాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 25 నుంచి మార్చి 18 వరకు ఇంటర్ పరీక్షలు జరగ్గా.. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు తొమ్మిదిన్నర లక్షల మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. వెబ్‌సైట్‌లలో విద్యార్థులు తమ రోల్ నంబర్ ఎంటర్ చేయడం ద్వారా ఒక్క క్లిక్‌తోనే రిజల్ట్స్‌ని పొందొచ్చు. మరోవైపు, ఇంటర్ విద్యార్థులు తమ రిజల్ట్స్‌ని నేరుగా తమ వాట్సప్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకొనే సదుపాయాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తోంది. ఈ ఫలితాల కోసం మీ సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా.. వాట్సప్‌లోనే పొందేలా ఏర్పాటు చేసింది. స్మార్ట్ ఫోన్‌లలో 80969 58096 నంబర్‌ను సేవ్ చేసుకొని 'హాయ్ అని టైప్ చేయడం ద్వారా ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

# అంబులెన్స్‌ను ఢీకొన్న ప్రైవేట్ బస్సు

## ప్రమాదంలో ఇద్దరు మృతి.. ఒకరికి గాయాలు

**కామారెడ్డి,ఏప్రిల్11 :** కామారెడ్డి జిల్లా భిక్కనూరు మండలం రామేశ్వర్‌పల్లి వద్ద 44వ జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న అంబులెన్స్‌ను వేగంగా దూసుకొచ్చిన ప్రైవేటు బస్సు వెనక నుంచి బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అంబులెన్స్‌లో ఉన్న పేషెంట్ సలేహా భాను(63), అంబులెన్స్ డ్రైవర్ షేక్ సర్దార్ (35) ఘటనా స్థలిలోనే మృతి చెందారు. పేషెంట్ భర్త సైఫుల్లా ఖాన్ (76) తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు అక్కడకు చేరుకుని గాయపడిన వ్యక్తిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. సలేహా భాను ఆరోగ్యం క్షీణించడంతో ఆమెను హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రి నుంచి ఆదిలాబాద్‌లోని స్వగ్రామానికి తరలిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే వెనుక నుంచి అతి వేగంగా దూసుకొచ్చిన ప్రైవేట్ బస్సు ఢీకొనడంతో అంబులెన్స్ తీవ్రంగా దెబ్బతిన్నట్లు సమాచారం. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. బస్సు డ్రైవర్‌పై నిర్లక్ష్యంగా వాహనం నడపడం, అతి వేగం వంటి ఆరోపణలతో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ప్రమాదంతో కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. వెంటనే పోలీసులు ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు.

# దక్షిణాదిపై కక్షకట్టిన కేంద్రం

మొదటి పేజీ తరువాయి



ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ 2011 జనాభా లెక్కల ప్రకారం మాత్రమే పరిగణలో తీసుకొని నియోజకవర్గాల పునర్విభజన చేపడితే దక్షిణాది అవసరం లేకుండానే కేంద్రంలో ప్రభుత్వాలు ఏర్పడతాయని తెలిపారు. కుల గణన చేయకుండా నియోజకవర్గాల విభజన చేపడితే ఫలితం మరోరకంగా ఉంటుందని డిప్యూటీ సీఎం అన్నారు. దక్షిణాది రాష్ట్రాలు పెద్ద ఎత్తున సామాజిక మార్పునకు నాంది పలుకుతున్నాయని, కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నాయని ద్రవిడ రాష్ట్రాలను బలహీన పరిచేందుకు కేంద్రం నుంచి వచ్చే పన్నుల వాటాలో భారీగా తగ్గింపులు చేశారని డిప్యూటీ సీఎం వివరించారు. తెలంగాణ నుంచి పన్నుల రూపేనా ఒక రూపాయి కేంద్రానికి వెళితే తిరిగి రాష్ట్రానికి 37 పైసలు మాత్రమే వస్తుందని, తమిళనాడు నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 29 పైసలు, కేరళ నుంచి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి 61 పైసలు మాత్రమే వస్తున్నాయని తెలిపారు. అదే ఉత్తరాది బీహార్ నుంచి కేంద్రానికి రూపాయి వెళితే తిరిగి కేంద్రం నుంచి ఆ రాష్ట్రానికి 6.53 రూపాయలు వెళుతున్నాయని, ఉత్తరప్రదేశ్ నుంచి కేంద్ర ప్రభుత్వానికి రూపాయి వెళితే తిరిగి ఆ రాష్ట్రానికి పన్నుల వాటాల రూపంలో 2.17 రూపాయలు వెళుతున్నాయని డిప్యూటీ సీఎం వివరించారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల జరుగుతున్న వివక్ష, కేంద్రం ఉద్యమాలను కట్టడి చేస్తున్న తీరు, నియోజకవర్గాల పునర్విభజన అంశంపై కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశంలో ఇటీవల పెద్ద ఎత్తున చర్చ జరిగిందని డిప్యూటీ సీఎం తెలిపారు. యోజకవర్గాల పునర్విభజనలో కుల గణన ను పరిగణలోకి తీసుకోకపోతే యావత్ భారత దేశంలోని బలహీన వర్గాలకు నష్టం జరుగుతుందని, మనకోసం మనం పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని డిప్యూటీ సీఎం తెలిపారు. ప్రజల అవసరాలను గుర్తించి ప్రజా ప్రభుత్వం బడ్జెట్లో పెద్ద ఎత్తున ప్రజలే కేంద్రంగా నిధులు కేటాయించింది ఇదే జరిగితే తమకు పెద్ద ఎత్తున నష్టం జరుగుతుందని భావించి రాష్ట్రంలో ఫ్యూడల్ శక్తుల పునరేకికరణ ప్రయత్నం జరుగుతుందని డిప్యూటీ సీఎం హెచ్చరించారు. బహుజనులు ఏకం కావాలి ప్రజా ప్రభుత్వాన్ని నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని కాంగ్రెస్ అమల్లోకి తీసుకువచ్చింది బీసీ సబ్ ప్లాన్ డిమాండ్ తాజాగా తెరపైకి వచ్చింది ఈ అంశాన్ని కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ఆలోచన చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు. అంతరాలు లేని సమాజం కోసం జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి, జనాభా దామాషా ప్రకారం నిధులు ఖర్చు చేసినప్పుడే సకల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. సామాజిక న్యాయం కోసం తమ ప్రభుత్వం కట్టుబడి ఉంది ఎన్ని అవాంతరాలు వచ్చినా నిటారుగా నిలబడుతుందని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. భారతదేశంలో కులం అనేది వాస్తవం అధికారంలోకి రాగానే కుల సర్వే చేపడతామని మా నాయకుడు రాహుల్ గాంధీ ఎన్నికల ముందు ప్రకటించారు ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే కుల సర్వే చేసి రాష్ట్రంలో 56? మంది బీసీలు ఉన్నారని తమ ప్రభుత్వం లెక్క కట్టి చెప్పిందని తెలిపారు. వంద సంవత్సరాల క్రితం బ్రిటిష్ వారు కుల సర్వే చేశారు ఆ తర్వాత దేశంలో కుల సర్వే చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. కుల సర్వే ఆధారంగా స్థానిక సంస్థల్లో, విద్యా ఉద్యోగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి బిల్లును గవర్నర్ కు పంపాం, ఆయన కేంద్ర ప్రభుత్వానికి పంపగా అక్కడ బిల్లు పెండింగ్ లో ఉందని తెలిపారు. మహాత్మ పూలే ఆలోచనలను ఏ చిన్న అవకాశం దక్కిన, ప్రతి సందర్భంలో పూర్తిస్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కుల వివక్ష, ఎన్ని ఇబ్బందులు ఎదురైనా కుంగిపోకుండా తట్టుకొని నిలబడాలి అని ఆచరించి భవిష్యత్తు తరాలకు ఆదర్శంగా నిలబడ్డారు అందుకే మహాత్మా పూలే మహానుభావుడు అయ్యారు అని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ ఓసి అన్ని వర్గాల పిల్లలు 12వ తరగతి వరకు ఒకే చోట చదువుకునేలా అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. అధికారంలోకి రాగానే 40 శాతం డైట్ 200శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచామని, మన బిడ్డలు ఎవరు అర్ధాకలితో ఉండకూడదనే మంచి ఉద్దేశంతో ప్రతిరోజు నాణ్యమైన డైట్ ను అందించడమే కాదు వాటిని పర్యవేక్షించేందుకు చీఫ్ సెక్రటరీ నుంచి మండల స్థాయి అధికారి వరకు సీఎం నుంచి సర్పంచి వరకు గురుకులాలు సంక్షేమ వసతి గృహాలు సందర్శించాలి అవసరమైతే అక్కడే నిద్రించాలని నిబంధన పెట్టి ఎప్పటికప్పుడు నివేదికలు తీసుకుంటున్నట్టు డిప్యూటీ సీఎం వివరించారు. జూన్ 2 నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోనే 20 లక్షల మంది విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం పథకం ప్రారంభిస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో 15 కోట్లతో సకల సౌకర్యాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ప్రారంభిస్తున్నామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. కుల వృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న వారికి ఉచితంగా విద్యుత్తు అందిస్తున్నామని తెలిపారు.

# అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్

## భారీ బందోబస్తు మధ్య ఆక్రమణ కూల్చివేత



**సంగారెడ్డి,ఏప్రిల్11 :** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్‌లో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. భారీ పోలీసు బందోబస్తు మధ్య ఆక్రమణలను కూల్చి వేస్తోంది. రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో కలిసి ఈ భారీ ఆపరేషన్‌ను నిర్వహిస్తోంది. కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా.. నిర్మాణాలు జరిపిన ఓ గెస్ట్ హౌస్‌తో పాటు, ఆరు అంతస్తుల భవనాన్ని హైడ్రా కూల్చివేస్తోంది. ఐలాపురం తండాతో పాటు గ్రామంలోని పేదల ఇళ్ల జోలికి వెళ్లకుండా ఖాళీ స్థలాలను హైడ్రా స్వాధీనం చేసుకుటోంది. సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ మండలం ఐలాపురం గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే చాలా నివాసాలు వెలిశాయి. ఆ నివాసాల జోలికి వెళ్లకుండా మిగిలి ఉన్న 860 ఎకరాల ప్రభుత్వ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టింది. 863 ఎకరాల భూమి విలువ రూ.15 వేల కోట్లకు పైగా ఉంటుందని అంచనా. ఇక్కడ యథాతథ స్థితిని కొనసాగించాలని 1998 నుంచి కోర్టు ఆర్డర్లున్నా పట్టించుకోకుండా నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా తొలగించింది. అలాగే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని తొలగిస్తోంది. ఐలాపురం తండాలో కానీ, గ్రామంలోని నివాస గృహాల జోలికి కానీ వెళ్లకుండా చర్యలు చేపట్టినట్లు హైడ్రా అధికారులు స్పష్టం చేశారు. కేవలం అక్రమంగా నిర్మించిన భారీ కట్టడాలు, ఖాళీ స్థలాల స్వాధీనంపైనే దృష్టి సారించినట్లు తెలిపారు. 1998 నుంచి 'స్టేటస్ కో' కొనసాగించాలని కోర్టు ఆర్డర్లు ఉన్నప్పటికీ, వాటిని ఖాతరు చేయకుండా ముఖిమ్ నిర్మించిన గెస్ట్ హౌస్‌ను హైడ్రా నేలమట్టం చేసింది. అలాగే అతని సోదరుడు అజీమ్ ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మించిన 6 అంతస్తుల భవనాన్ని కూడా అధికారులు తొలంచారు. ఐలాపూర్ గ్రామంలో మొత్తం 1263 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. ఇందులో ఇప్పటికే అనేక నివాసాలు వెలిశాయి. మిగిలి ఉన్న 860 ఎకరాల ఖాళీ ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా హైడ్రా ఈ ఆపరేషన్ చేపట్టింది. ఈ భూమి విలువ సుమారు రూ.15 వేల కోట్ల పైమాటే ఉందని అంచనా. కూల్చివేతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులను మోహరించారు. అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీగా పోలీసులు మోహరించారు. హైడ్రా చేపట్టిన ఈ భారీ ఆపరేషన్ వల్ల వేల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా కాపాడగలిగారు.

# ఈ సారి వర్షాలు తక్కువే

## జాగ్రత్తగా ఉండాలన్న వాతావరణ కేంద్రం

**హైదరాబాద్,ఏప్రిల్11 :** ఇప్పటికే ఎండలు దంచి కొడుతున్నాయి. అయితే అంతగా వర్షాలు మాత్రం పడవని వాతావరణ సంస్థ ప్రకటించింది. తాజాగా తెలంగాణలో ఈ ఏడాది సాధారణం కంటే తక్కువ వం-ర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. బలమైన ఎల్-నినో ప్రభావం, పాజిటివ్ ఇండియన్ ఓషన్ డైపోల్ పరిస్థితుల కారణంగా వర్షపాతం సాధారణం కంటే తక్కువగా ఉండే అవకాశముందని తెలంగాణ వెదర్ మ్యాన్ ట్వీట్ చేసింది. 2026 వర్షపాతానికి సంబంధించిన అంచనాలు తెలంగాణలో కొంత ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది. కొన్నేళ్లుగా తెలంగాణలో మంచి వర్షాలు పడ్డాయని.. ముఖ్యంగా 2025లో అధిక వర్షపాతం నమోదైందని తెలిపింది. రైతులు సాగు చేసేందుకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని పేర్కొంది. అయితే, 2026లో పరిస్థితి మారే సూచనలు కనిపిస్తున్నాయని తెలంగాణ వెదర్ మ్యాన్ హెచ్చరించింది. 2018 సంవత్సరం తరహాలో ఈసారి వర్షపాతం ఉండొచ్చని అంచనా వేసింది. జూన్-సెప్టెంబర్ కాలంలో అన్ని నెలలూ 'సగటు కంటే తక్కువ' వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని చెప్పింది. కానీ, 2014-15 సంవత్సరాల మాదిరిగా తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం తక్కువగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే, దక్షిణ తెలంగాణ జిల్లాలపై ఈ ప్రభావం అధికంగా ఉండే అవకాశం ఉందని అంచనా వేసింది. మహబూబ్‌నగర్, నారాయణపేట్, వనపర్తి, నాగర్‌కర్నూల్, జోగులాంబ గద్వాల్ వంటి ప్రాంతాలు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశముందని హెచ్చరికలు జారీ చేసింది. ఈ ప్రాంతాల్లో వర్షాభావ పరిస్థితులు తలెత్తే అవకాశం ఉండడంతో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది. మేరకు నీటి వనరులను అన్నదాతలు సమర్థవంతంగా వినియోగించుకోవాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు. వరి వంటి ఎక్కువ నీరు అవసరమైన పంటలకు బదులుగా పప్పు, జొన్న వంటి తక్కువ నీటితో పండే పంటలను ఎంచుకోవాలని చెబుతున్నారు. విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు తీసుకోవాలని, వర్షాభావాన్ని దృష్టిలో ఉంచుకుని సాగు ప్రణాళికను సిద్ధం చేసుకోవాలని సూచిస్తున్నారు. సాధారణం కంటే తక్కువ స్థాయిలో వర్షాలు పడే సూచనలు ఉన్నందున ప్రభుత్వం, రైతులు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు.

# ఎప్పుడు ఎన్నికలొచ్చినా.. అవి కేసీఆర్ ఎన్నికలే

**కేసీఆర్ అధికారంలోకి వచ్చేలా ఫలితాలు**
**అనేక హామీలతో కొట్టుకుంటున్న రేవంత్**
**నిరుద్యోగులను మోసం చేసిన ప్రభుత్వం**
**ఇబ్రహీంపట్నం కార్యకార్యర్తల భేటీలో కేటీఆర్**



**హైదరాబాద్,ఏప్రిల్11 :** ఈ అరాచక పాలనను అంతమొందించాలంటే కొత్తతరం నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని,. రాబోయే రోజుల్లో ఎన్నికలు ఎప్పుడొచ్చినా అవి కేసీఆర్ ఎన్నికలుగానే ఉంటాయి.. అసెంబ్లీ ఎన్నికలు కాదు. కేసీఆర్ ఎన్నికలే ఈ రాష్ట్రంలో జరుగుతాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ తిరిగి అధికారంలోకి వచ్చే ఎన్నికలే జరుగుతయని నాకు విశ్వాసం ఉందన్నారు. ఇది నా ఆలోచన కాదు.. రాష్ట్రంలో ఎవరినైనా అన్నా ఎట్లున్నది పరిస్థితి అని అడగండి. రైతన్నల బాధలు వర్ణనాతీతంగా ఉన్నాయి. నేను జగిత్యాలకు పోతే అక్కడ ఓ రైతు సోదరుడు కలిసిండు. అన్న ఎట్లున్నది పరిస్థితి అని అడిగిన. ఆ ఏముంది సార్ మూడు సార్లు రైతు బంధు ఎగ్గొట్టిండు. రూ.27 వేల కోట్లు మిగిలినయి. అందులో నుంచి 20 వేల కోట్లు ఇచ్చి రుణమాఫీ చేసినా అని డబ్బా కొట్టుకుంటున్నడు. మా పైసలు మాకే ఇచ్చి మిదికెల్లి బాకీ ఉన్నడు.. కానీ బయటకు మాత్రం రైతు బంధు ఎగ్గొట్టిన అని చెప్పడు. రుణమాఫీ చేసినా అని చెప్పి.. అది కూడా ఊరిలో చారానా మందికి చేసిండు. బారానా మందికి కాలేదు. అగో గట్లుంది పాలనా అని ఒకే ఒక్కమాటలో రైతన్న చెబుతున్నడని అంటూ ఎద్దేవా చేశారు. ఏ యువకుడినైనా అడగండి రెండు లక్షల ఉద్యోగాలని ఊరించి పెద్ద పెద్ద మాటలు చెప్పి చివరకు మోసం చేసి గద్దెనెక్కి.. ఇంతవరకు రెండున్నర సంవత్సరాల్లో 11 వేల ఉద్యోగాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు స్కూటీలు, తులం బంగారం అన్నడు.. నెలకు రూ.2500 ఇస్తా అన్నడు.. అత్తకు రూ.4 వేలు, కోడలుకు రెండున్నర వేలు నోటికి ఎంతొస్తే అంత మాటలిచ్చి మహిళలను మోసం చేసిండు. కేసీఆర్ రాకముందు 200 పెన్షన్ వచ్చేది. కేసీఆర్ దాన్ని రూ.2 వేలు చేసిండు. నవంబర్‌లో అయితే రూ.2వేలు, డిసెంబర్‌లో అయితే 4 వేలు అని చెప్పిండు. ముసలోళ్లను కూడా మోసం చేసిండు. రెండు నెలలు ఇప్పటికీ పెన్షన్ ఎగ్గొట్టిండు. 28 నెలల్లో సాధించింది ఏమైనా ఉందంటే ఒకే ఒక్కటి ఢిల్లీకి పోవుడు. వచ్చుడు.. ఎక్కే విమానం.. పోయే విమానం తప్ప ఈ రాష్ట్రంలో చేసింది మాత్రం ఏమీ లేదన్నాడు. మీ ఎమ్మెల్యే గురించైతే నేను చెప్పే అవసరమే లేదు. ఆయన ఎట్లాంటోడో ఏమేం వసూళ్లు చేస్తడో నాకంటే బాగా మీకే తెలుసు. ఆఖరికి అరటి పండ్ల బండ్లను కూడా విడిచిపెట్టడట అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. గట్లాంటోడి గురించి నేను మాట్లాడ కని.. ఒకటి మాత్రం పక్కా. మంచి రెడ్డి లాంటి మంచి నాయకుడిని కోల్పోవడం వల్ల ఆయనకేం నష్టం కాలేదు. ఆయన బాగానే ఉన్నడు.. కానీ నష్టపోయింది ఇబ్రహీం పట్నం ప్రజలు అని గుర్తు చేస్తున్నా. మంచి నాయకుడు కేసీఆర్‌ను కోల్పోయినం. ఇబ్రహీంపట్నంలో మంచి రెడ్డి కిషన్ రెడ్డి లాంటి మంచి నాయకుడిని పోగొట్టుకున్నం. అందుకే ఈ ప్రభుత్వం చేస్తున్న అరాచకలు నా కంటే బాగా మీకే తెలుసనన్నారు కేటీఆర్. కేసీఆర్ నాయకత్వంలో 14 వేల ఎకరాలు సేకరించి గ్రీన్ ఫార్మా సిటీ పెట్టాలని పట్టుబట్టామని అన్నారు. స్టేట్ ఆఫ్ ది ఆర్ట్.. అంటే ప్రపంచంలోనే అత్యున్నతమైన ప్రమాణాలతో స్థానికంగా కాలుష్యమనేది లేకుండా అక్కడే బాగా చేయాలనే ఉద్దేశంతో దాదాపు 7 సంవత్సరాలు కిషన్ రెడ్డి, సబితక్క, నేను కష్టపడి చాలా మందిని ఒప్పించి మెప్పించి కొంత ఇబ్బంది పెట్టి

కూడా రైతులకు మొక్కాలే.. తడ్లాండి 14 వేల ఎకరాలు సేకరించినమని చెప్పుకొచ్చారు. అయితే ఇప్పుడేం జరుగుతున్నదో చూస్తున్నామని అన్నారు.



## 20న మోతెలో భారీ బహిరంగ సభ

**సభాస్థలిని పరిశీలించిన బిఆర్ఎస్ నేతలు**

**జగిత్యాల,ఏప్రిల్11 :** జగిత్యాల జిల్లా మోతెలో ఈ నెల 20వ తేదీన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సందర్భంగా సభాస్థలిని పార్టీ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్‌రావు, ఎమ్మెల్యే కల్వంకుట్ల సంజయ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, జీవన్ రెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, తుల ఉమ పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ.. ఈ నెల 20న మోతెలో కేసీఆర్ భారీ బహిరంగ సభ ఉండబోతుందని తెలిపారు. లక్షకు పైగా జనాభాకు అనుగుణంగా సభాస్థలిని ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ.. ప్రజాభీష్టం మేరకే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో రెండున్నరేళ్లలో తెలంగాణ అస్తవ్యస్తమైందని విమర్శించారు. కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. జీవన్ రెడ్డి ఏనాడూ అధికారం కోసం పాకులాడలేదని కల్వకుంట్ల సంజయ్ అన్నారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని గుర్తించిన ఆయన బీఆర్ఎస్‌లో చేరారని తెలిపారు. స్థానిక ప్రజలు, కార్యకర్తల అభిప్రాయంతోనే బీఆర్ఎస్‌లోకి జీవన్ రెడ్డి వచ్చారని పేర్కొన్నారు. జీవన్ రెడ్డి మార్గదర్శనం, సూచనలతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

## ఎన్నో ఏళ్ల కల నెరవేరబోతోంది

**మహిళా బిల్లు ఆమోదంతో రాజకీయ అధికారం**

**బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ**

**హైదరాబాద్,ఏప్రిల్11 :** పార్లమెంట్‌లో నారీ శక్తి వందనం బిల్లును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈనెల 16వ తేదీన ప్రవేశ పెట్టనున్నారని బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ వ్యాఖ్యానించారు. ఎన్నో ఏళ్లుగా ఈ బిల్లు కోసం మహిళలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. ఈ బిల్లు అమలైతే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ దక్కుతుందని చెప్పుకొచ్చారు. వచ్చే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో ప్రత్యేక సమావేశాలు పెట్టారని.. ఈనెల 16, 17, 18 తేదీల్లో సెషన్ జరగనుందని వెల్లడించారు. శనివారం హైదరాబాద్‌లోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్‌తో సహా అనేక పార్టీలు మహిళా బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. గతంలో చాలామంది ఈ బిల్లు తేవాలని చూశారు.. తప్ప ఎవరి వల్ల అది సాధ్యమవ్వలేదని.. కానీ మోదీ ఈ బిల్లును సుసాధ్యం చేయనున్నారని అన్నారు. చట్టం చేయడమే కాదని.. అమలు చేయడంపైనా కసరత్తు జరుగుతోందని చెప్పారు. పార్టీకలతీతంగా ఈ బిల్లుకు మద్దతు పలకాలని సూచించారు. మహిళలు రాజకీయాల్లోకి రావాల్సిన అవసరం ఉందని ఎంపీ డీకే అరుణ ఆకాంక్షించారు. ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళ.. ఇప్పుడు అన్ని రంగాల్లో రాణిస్తోందని ఉద్ఘాటించారు. చట్టసభల్లో కూడా మహిళలు ఉంటే ఆయా ప్రాంతాలు, రాష్ట్రాల్లో వారికి ఇచ్చిన బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహిస్తారని తెలిపారు. ఆర్థిక, విద్య, ఉపాధి వంటి అన్ని రంగాల్లో తమ మార్క్ చూపిస్తారని వివరించారు. భారత ఖ్యాతిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్తారన్నారు. ఈ బిల్లును అడ్డుకోవాలనే ఆలోచనను మార్చుకోవాలని చెప్పారు. మహిళలకు గౌరవాన్ని పెంచాలని సూచించారు. వికసిత్ భారత్ 2047 లక్ష్యానికి ఎంతో సమయం లేదని.. కానీ మహిళా శక్తికి రాజకీయ శక్తి తోడైతే వికసిత్ భారత్ లక్ష్యానికి సులువుగా చేరుకోవచ్చని వివరించారు. ఈ బిల్లుకు ఆమోదం తెలిపితే క్రెడిట్ బీజేపీకి ఎక్కడ పోతుందోనని ఆలోచించకుండా పార్టీలకతీతంగా మద్దతు తెలపాలని అన్నారు. మహిళలను తక్కువ అంచనా వేస్తున్నారనే అపవాదును దేశానికి తీసుకురావద్దని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా చూడాలని ఎంపీ డీకే అరుణ కోరారు. ఇది ఒక చట్టం కాదని.. కోట్లాది మంది మహిళల ఆశ, ఆశయమని ఉద్ఘాటించారు. చట్టానికి ఆమోదం తెలిపితే కొత్త శకానికి నాంది పలకనుందని వ్యాఖ్యానించారు. తెలంగాణ నుంచి పార్లమెంట్‌లో ప్రస్తుతం ఇద్దరు మహిళలమే ప్రాతినిధ్యం వహిస్తున్నామని వివరించారు. ఈ బిల్లు అమలైతే స్థానాలు పెరుగుతాయని చెప్పుకొచ్చారు. డీ లిమిటేషన్ కూడా పూర్తయితే తెలంగాణ నుంచి 9 మంది మహిళలు పార్లమెంట్‌లో అడుగు పెడతారని తెలిపారు. తెలంగాణలో మొత్తం అసెంబ్లీ స్థానాలు 180 వరకు పెరుగుతాయని.. అంటే 60 మంది మహిళలు అసెంబ్లీలో ఉంటారని ప్రస్తావించారు.ఎస్సీ, ఎస్టీలకు కూడా మంచి అవకాశాలు రానున్నాయని వివరించారు. ఇది తాత్కాలికం కాదని.. మూడు టర్మ్‌ల వరకు ఈ రిజర్వేషన్లు కొనసాగుతాయని వెల్లడించారు.

## పంటకొనుగోళ్లలో తీవ్ర నిర్లక్ష్యం

**సిద్దిపేట యార్డులో రైతుల ఆందోళన**

**సందర్శించిన ఎమ్మెల్యే హరీష్ రావు**

**సిద్దిపేట,ఏప్రిల్11 :** పంట కొనుగోలు చేయకుండా రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నిరక్ష్యం వహిస్తోందని మాజీ మంత్రి, సిద్దిపేట బిఆర్ఎస్ ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ ప్రభుత్వ అలసత్వంతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆగ్రహించారు. శనివారం సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్‌ని హరీశ్‌రావు సందర్శించారు. పొద్దు తిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజుల నుంచి కొనుగోలు చేయడం లేదని హరీశ్‌రావుకి రైతులు విన్నవించారు. అన్నదాతల సమస్యలు విని అధికారులతో ఫోన్‌లో మాట్లాడి వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. పూలే జయంతీ సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. రైతుల పట్ల కాంగ్రెస్ సర్కార్ చిన్నచూపు చూపుతోందని ధ్వజమెత్తారు. నారాయణఖేడ్, ఆదిలాబాద్, నిజామాబాద్ కేంద్రాల్లో మొక్కజొన్న కొనుగోలు సెంటర్‌లను ఎందుకు ప్రారంభించలేదని ప్రశ్నించారు. వెంటనే కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించి మద్దతు ధర



ఇవ్వాలని డిమాండ్ చేశారు. మార్కెట్ యార్డ్‌లను అధికారులు సందర్శించాలని అన్నారు. చాలా చోట్ల కొనుగోలు సెంటర్‌లు ప్రారంభించకపోవడంతో తక్కువ ధరకు అమ్ముకుని రైతులు నష్టపోతున్నారని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి పంట మార్పిడి చేయమని చెబుతున్నారు.. కానీ రైతులు పంట మార్పిడి చేస్తే వాటిని కొనే దిక్కు లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెడుతోందన్ని ÷ర్ అయ్యారు. పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు సమయానికి రైతు బంధు ఇవ్వాలని కోరారు. బీసీలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం దగా చేసిందని దుయ్యబట్టారు. బీసీ డిక్లరేషన్ పేరుతో రేవంత్‌రెడ్డి బీసీలను మోసం చేశారని ఆగ్రహించారు. కేసీఆర్ హయాంలో అన్ని కుల వృత్తులను ప్రోత్సహించామని చెప్పుకొచ్చారు. బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## పెళ్లింట తీవ్ర విషాదం


**రోడ్డు ప్రమాదంలో పెళ్లి కొడుకు తండ్రి మృతి**

**కామారెడ్డి, ఏప్రిల్11 :** పెళ్లింట విషాదం చోటుచేసుకుంది. పెళ్లి కుమారుడి తండ్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం శెట్పల్లి గ్రామంలో ఈ ఘటన జరిగింది. రెండ్రోజుల్లో కొడుకు పెళ్లి ఉందనగా.. సరుకుల కోసం వెళ్లిన తండ్రి దుర్గయ్య రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందాడు. అయ్యపల్లి గ్రామం వద్ద అతడి బైక్‌ను లారీ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో ఆ గ్రామంలో విషాద చాయలు అలముకున్నాయి.

## టోల్‌గేట్ వద్ద ప్రమాదం

**కారుపైపడ్డ భారీ కాంక్రీట్ మిక్సర్**

**విజయవాడ,ఏప్రిల్11 :** ఎన్టీఆర్ జిల్లా పరిధిలోని కీసర టోల్‌ప్లాజా వద్ద శనివారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళుతున్న బీఎండబ్ల్యూ కారు టోల్‌గేట్ దాటుతున్న సమయంలో ఒక్కసారిగా భారీ కాంక్రీట్ రెడీమిక్సర్ లారీ అదుపుతప్పి కారుపై బోల్తా పడింది. లారీ బరువుకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయింది. కారులో ఉన్న ప్రయాణికులు లోపలే మరణించినట్లు సమచారం. ప్రస్తుతం జేసీబీ సహాయంతో లారీని పక్కకు తొలగించి, కారులో చిక్కుకుపోయిన బాధితులను బయటకు తీసేందుకు అధికారులు ముమ్మరంగా సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.



## బిఆర్ఎస్‌లోకి వెళ్లి జీవన్ రెడ్డి తప్పు చేశారు

**కాంగ్రెస్ పట్ల ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ**

**టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్**

**ములుగు,ఏప్రిల్ 11 :** కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరి మాజీ మంత్రి జీవన్ రెడ్డి తప్పుచేశారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. ఇన్నాళ్లూ తమకంటే ఎక్కువగా బీఆర్ఎస్ అవినీతిపై మాట్లాడిన ఆయన ఆ పార్టీతో చేతులు కలపడం బాధాకరమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ముక్కలైందని.. ఆస్తుల కోసం కొట్టుకుంటున్నారని విమర్శించారు. బీజేపీకి తెలంగాణలో ఆదరణ లేదని అన్నారు. శనివారం ములుగు జిల్లాలో మహేశ్ కుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే బిఆర్ఎస్‌లోకి వెళ్లిన వారి గతి ఏమయ్యిందో చూశామని అన్నారు. బిఆర్ఎస్‌లో కుటుంబానికే ప్రాధాన్యమని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందన్నారు. ఉన్నఫలంగా ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ 100స్థానాల్లో గెలుస్తుందని మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. దశా, దిశా లేకుండా పదేళ్లు కేసీఆర్ పరిపాలన చేశారని, రూ.8 లక్షల కోట్లు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను తమ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందని తెలిపారు. కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులతో జేబులు నింపుకోవడంతోనే కాళేశ్వరం కూలిపోయిందని మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు చేశారు.



## గురుకుల వ్యవస్థ నిర్వీర్యం

**బిఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్**

**హైదరాబాద్,ఏప్రిల్11 :** కాంగ్రెస్ పాలనలో గురుకుల విద్యావ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టిందని బిఆర్ఎస్ నేత ఎర్రోళ్ల శ్రీనివాస్ అన్నారు.గురుకులాలపై ఒక్క రోజైనా సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేసిండా అని ప్రశ్నించారు. గురుకులాలను పూర్తిగా నిర్వీర్యం చేశారని శ్రీనివాస్ మండిపడ్డారు. కేసీఆర్ సృష్టించిన బ్రాండ్‌ను నాశనం చేశారని విమర్శించారు. పేద విద్యార్థులంటే ఎందుకంత ద్వేషమని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. గురుకులాలు నాశనం కావడానికి కారణం ఎవరు అని ప్రశ్నించారు. కేసీఆర్ ఆనవాళ్లు లేకుండా చేయడానికేనా ఈ కుట్ర అని నిలదీశారు. గురుకలాలకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని అన్నారు. సమస్యలపై విద్యార్థులు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదని ఎర్రోళ్ల శ్రీనివాస్ మండిపడ్డారు. గురుకుల విద్యార్థుల మరణాలకు సంతాపం తెలిపిండా అని నిలదీశారు. ముఖ్యమంత్రే కదా విద్యాశాఖ మంత్రి.. మరి గురుకులాలు ఎందుకు సర్వనాశనమయ్యాయని ప్రశ్నించారు. విద్యార్థులంటే ముఖ్యమంత్రికి లెక్కలేదా అని నిలదీశారు. వేల కోట్ల రూపాయలు ఎన్నికల కోసం ఖర్చుపెడుతున్నారని.. ఎక్కడ ఎన్నికలు జరిగిన కోట్లు కుమ్మరిస్తున్నారని అన్నారు.. గురుకులాల కోసం మాత్రం ఒక్క రూపాయిని కేటాయించడం లేదని ధ్వజమెత్తారు.



# బెంగాల్లో తృణమూల్‌కు ఓటమి భయం

## అందుకు బీజేపీపై దాడులకు తెగిస్తున్నారు

## బెంగాల్ ప్రచార సభలో ప్రధాని మోడీ

**కోల్‌కతా :** పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీకి పెరుగుతున్న ప్రజా మద్దతును చూసి తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) భయాందోళనలో ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. శనివారం రాష్ట్రంలో జరిగిన ఒక బహిరంగ సభలో పాల్గొన్న మోదీ, ప్రస్తుత అధికార పార్టీ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో బీజేపీకి లభిస్తున్న ఆదరణను చూసి మమతా బెనర్జీ నేతృత్వంలోని ప్రభుత్వం భయాందోళనలకు గురవుతోందని ప్రధాని పేర్కొన్నారు. ఓటమి భయంతోనే టీఎంసీ నేతలు అరాచకాలకు పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. బీజేపీ అధికారంలోకి వస్తే మహిళలకు భద్రత కల్పిస్తామని, రాజకీయ హింసలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. పూర్వ బర్ధమాన్‌లో జరిగిన ఎన్నికల ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ.. 'పశ్చిమ బెంగాల్ నుంచి చొరబాటుదారులందరినీ తరిమేస్తాం. అలాంటి వారికి మద్దతునిచ్చి, వారు ఇక్కడ స్థిరపడటానికి సహాయపడిన వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అమాయక ప్రజలపై, రాజకీయ ప్రత్యర్థులపై దాడులకు పాల్పడిన వారిని చట్టం ముందు నిలబెడతాం. అవినీతి, శాంతిభద్రతలపై శ్వేతపత్రాన్ని విడుదల చేస్తాం. ప్రతి టీఎంసీ గూండా, సిండికేట్, అవినీతిపరుడైన ఎమ్మెల్యే లేదా మంత్రిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. రాజకీయ హింసపై విచారణ జరిపేందుకు, విశ్రాంత సుప్రీంకోర్టు న్యాయమూర్తి నేతృత్వంలో ఒక విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేస్తాం. ఇప్పుడు అమలు అవుతున్న పథకాలను బీజేపీ అడ్డుకోదు. మేం అధికారంలోకి వస్తే తొలి కేబినెట్ సమావేశంలోనే పశ్చిమ బెంగాల్‌లో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేస్తాం' అని అన్నారు. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీలలో రెండు దశల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరుగుతుంది.

# మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి

## పార్లమెంట్ ప్రాంగణంలో రాహుల్‌తో మోడీ సంభాషణ



**న్యూఢిల్లీ:** మహాత్మా జ్యోతిబా ఫులే 200వ జయంతి సందర్భంగా పార్లమెంటు ప్రాంగణంలో శనివారంనాడు ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. ప్రేరణా స్థల్ వద్ద నివాళులు అర్పించేందుకు వచ్చిన ప్రధానమంత్రి మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ కొద్దిసేపు సంభాషించు కున్నారు. తొలుత ఈ కార్యక్రమానికి వచ్చిన ప్రధాని అక్కడే ఉన్న ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా, రాజ్యసభలో బీజేపీ నేత జేపీనడ్డా, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ తదితరులను పలకరిస్తూ ముందుకు వెళ్లారు. మళ్లీ వెనక్కి వచ్చి రాహుల్‌గాంధీతో ప్రత్యేకంగా మాట్లాడారు. పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాన పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు గుప్పించుకుంటున్న తరుణంలో ప్రధాని, ప్రతిపక్ష నేత పరస్పరం సంభాషించుకోవడం అందర్నీ ఆకట్టుకుంది. ఇందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇటీవల కాలంలో పలు పబ్లిక్ స్పీచ్‌లు, రాజకీయ ర్యాలీల్లో మోదీ, రాహుల్ మధ్య విమర్శలు చోటుచేసుకున్నాయి. మోదీ రాజీపడే నేత అని, మన విదేశాంగ విధానం మోదీ పర్సనల్ పాలసీగా మారిందని, ఆయన ఏమి చేయాలో ఏమి చేయకూడదో ట్రంప్ నిర్దేశిస్తురటారని రాహుల్ విమర్శలు గుప్పించారు. రాహుల్ విమర్శలను మోదీ తిప్పికొట్టుతూ, ఆయనొక స్వయం ప్రకటిత రాజకుమారుడని చురకలు వేశారు. తాజాగా వీరిద్దరు ముచ్చటించుకోవడం ఆసక్తికర పరిణామంగా చ ఎప్పుకోవాలి.

# హోర్ముజ్ దాటిన మరో భారతీయ నౌక

## కాల్పుల విరమణ తరవాత ఇదే తొలి ప్రయాణం

**న్యూఢిల్లీ :** యూఎస్, ఇరాన్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరాక తొలిసారిగా ఒక భారత రిజిస్టర్డ్ నౌక హోర్ముజ్ జలసంధిని సురక్షితంగా దాటింది. ఎల్‌పీజీతో బయలుదేరిన జగ్ విక్రమ్ నౌక శుక్రవారం రాత్రి జలసంధిని దాటినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. దీంతో, మార్చి నుంచి ఇప్పటివరకూ హోర్ముజ్‌ను దాటిన భారత సరకు రవాణా నౌకల సంఖ్య 9కి చేరింది. అంతేకాకుండా, ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్ జలాల్లో మరో 15 భారత రిజిస్టర్డ్ నౌకలు ఉన్నాయి. ఇవి కూడా త్వరలో హోర్ముజ్‌ను దాటనున్నట్టు తెలుస్తోంది. శనివారం మధ్యాహ్నానికి జగ్ విక్రమ్ నౌక హోర్ముజ్‌కు తూర్పున ఉన్న గల్ఫ్ ఆఫ్ ఒమాన్ జలాల్లో ప్రయాణిస్తోంది. ఈ నౌకలో సుమారు 20 వేల టన్నుల ఎల్‌పీజీ ఉన్నట్టు సమాచారం. మధ్యస్థాయి సరకు రవాణా సామర్థ్యం కలిగిన ఈ నౌక ముంబైలోని గ్రేట్ ఈస్టర్న్ కంపెనీకి చెందినది. మరికొన్ని రోజుల్లో ఈ నౌక భారత్‌కు చేరుకుంటుంది. గల్ఫ్‌లో ఉద్రిక్తతలు మొదలైన నాటి నుంచీ అనేక నౌకలు హోర్ముజ్‌కు పశ్చిమాన ఉన్న పర్షియన్ గల్ఫ్ జలాల్లో నిలిచిపోయాయి. జగ్ విక్రమ్‌తో పోలిస్తే రెండింతల సామర్థ్యం ఉన్న గ్యాస్ క్యారియర్లు కూడా వీటిల్లో ఉన్నాయి. ఇక ప్రస్తుతం పర్షియన్ గల్ఫ్‌లోని భారత నౌకల్లో ఒక ఎల్‌పీజీ ట్యాంకర్, నాలుగు ముడి చమురు ట్యాంకర్లు, ఒక ఎల్ఎన్‌జీ క్యారియర్, ఒక కెమికల్ ఉత్పత్తుల ట్యాంకర్, మూడు కంటెయినర్ ట్యాంకర్లు, రెండు బల్క్ క్యారియర్లు ఉన్నాయి. వీటితో పాటు కొన్ని ట్యాంకర్లకు మరమ్మతులు జరుగుతున్నట్టు సమాచారం.

# గాడినపడ్డ శాంతి చర్చలు

- 'ఇస్లామాబాద్ చర్చల్లో ఫీల్డ్ మార్షల్ జనరల్ అసీం మునీర్ దే కీలక పాత్ర
- ఇరాన్ ప్రతినిధి బృందంతో సైనిక దుస్తుల్లో
- అమెరికా బృందానికి సూట్లో స్వాగతం
- జేడీ వాన్స్ విమానానికి జెట్ ఫైటర్ల రక్షణ
- పాక్ గగనతలంలో అనూహ్య ఘటన
- పాక్ ప్రధానితో అమెరికా ఉపాధ్యక్షుడు భేటీ
- మరోవంక ఇరాన్ బృందమూ సమావేశం
- అమెరికా వైపుకి అతిపెద్ద ఖాళీ ట్యాంకర్లు
- ఆయిల్, గ్యాస్ లోడ్ చేసుకోవడానికి రాక
- హోర్ముజ్ జలసంధి క్లియర్ చేస్తున్నాం.. సీమైన్లను తొలగిస్తున్నాం: ట్రూత్ సోషల్ లో ట్రంప్ పోస్ట్
- లెబనాన్ పై ఇజ్రాయెల్ దాడి.. పది మంది మృతి
- 14న ఇజ్రాయెల్-లెబనాన్ వాషింగ్టన్ లో భేటీ



**ఇస్లామాబాద్:** ఇజ్రాయెల్-అమెరికా, ఇరాన్ల మధ్య యుద్ధనివారణ కోసం పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్లో శాంతి చర్చలు శనివారం సాయంత్రం మొదలైన నేపథ్యంలో ఇరుపక్షాల నుంచి ఒత్తిడి వ్యూహాలు ఊపందుకున్నాయి. దీనికి నాందిగా ఇరాన్ ప్రతినిధుల బృందం తాము వచ్చిన విమానంలో అమెరికా-ఇజ్రాయెల్ దాడిలో మర ణించిన విద్యార్థుల ఫోటోలు, స్కూల్ బ్యాగులు, పుష్పగుచ్ఛాలను విమానం ముందు సీట్ల ఉంచింది. ప్రపంచానికి మానవీయ సందేశాన్ని ఇచ్చింది. ఇక అమెరికా విషయానికి వస్తే దేశ ఉపాధ్యక్షుడు జెడీ వాన్స్ ప్రయాణిస్తున్న విమానం పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించగానే పాక్ వైమానిక దళానికి చెందిన ఐదు ఎఫ్-16 యుద్ధ విమానాలు వాన్స్ విమానానికి ఎస్కార్టుగా పనిచేశాయి. వాన్స్ విమానం ల్యాండింగ్ అయ్యేంతవరకు దానికి రక్షాకవచంగా పనిచేశాయి. ఇదే సందర్భంగా అమెరికాకు నాలు గు షరతులు విధించినట్టు పేర్కొంది. లెబనాన్లో యుద్ధ విర మణ, ఇరాన్ ఆస్తుల విడుదల, హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ అధికా రానికి గుర్తింపు, యుద్ధం కారణంగా ఇరాన్కు జరిగిన నష్టానికి పరిహారం షరతుల్లో ఉన్నాయి. ఈ సందర్భంగా హోర్ముజ్ జలసంధి కూడా ప్రధానాంశంగా నిలిచింది. జలసంధిలో అమర్చిన సీమైన్స్ను తొలగించడంలో ఇరాన్ ఇక్కట్ల పాలవుతున్నదంటూ అమెరికా అధికారులు చెప్పినట్టుగా వార్తలు వచ్చాయి. అదే సమయంలో జలసంధిలోకి ప్రవేశించడానికి ప్రయత్నించిన అమెరికా యుద్ధ నౌక ఇరాన్ వార్నింగ్తో వెనక్కి మరలిందనే సమాచారాన్ని ఇరాన్ మీడియా ప్రచారం చేసింది. దీనికి ధీటుగా అమెరికాకు చెందిన రెండు యుద్ధ నౌకలు హోర్ముజ్ జలసంధిని విజయవంతంగా దాటాయని అమెరికన్ అధికారులు తెలిపినట్టు వాల్దీట్ జర్నల్ పేర్కొంది. ఇరాన్పై మరింత ఒత్తిడి తీసుకొనివస్తున్నట్టుగా ఆయిల్, గ్యాస్ కోసం ప్రపంచంలో అతిపెద్ద ట్యాంకర్లు అమెరికా వైపు వస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ప్రపంచంలోనే పెద్ద మొత్తంలో ఆయిల్, గ్యాస్ తమ దగ్గర ఉందని తెలిపారు. హోర్ముజ్ జలసంధిని క్లియర్ చేసే పని మొదలుపెట్టినట్టు ట్రంప్ చెప్పుకొచ్చారు. సాగరగర్భంలో మందుపాతరలను తొలగించే ప్రక్రియను ముమ్మరం చేసినట్టు తెలిపారు. తాము చేస్తున్న పని ప్రపంచంలో అనేక దేశాలకు మేలు చేస్తున్నట్టు ఇంతటి సాహసం చేయడానికి మరే దేశం ముందుకు రాలేదని తేల్చి చెప్పారు. పాకిస్తాన్ మధ్యవర్తిగా ఇరాన్-అమెరికా శాంతి చర్చలు సానుకూ ల వాతావరణంలో జరుగుతున్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. లెబనాన్లో కాల్పుల విరమణ సహా ఇరాన్ చేసిన 10 ప్రతిపాదనలు కూడా చర్చకు వచ్చాయని తెలిపాయి. చర్చలు అనేక విడతల్లో జరిగే అవకాశం ఉందని చెప్పాయి.

పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్లో లో అమెరికా తో ఒప్పందం కోసం నాలుగు ముఖ్యమైన షరతులను ఇరాన్ విధిం చింది. ఈ షరతులను ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాకర్ ఖలీబాఫ్, ఇతర అధికారులు స్పష్టం చేశారు.

## షరతులు:

లెబనాన్లో యుద్ధం పూర్తిగా ఆపాలి. ఇజ్రాయెల్ దాడులు వెం టనే ముగియాలి. ఇరాన్, దాని మిత్రులపై అన్ని దాడులు తక్షణం ఆగాలి. ఇది ప్రాంతీయ యుద్ధం అంతటినీ కవర్ చేయాలి.

ఇరాన్ ఆస్తులు అన్ఫ్రీజ్ చేయాలి. దశాబ్దాలుగా బ్లాక్ చేసిన అన్ని ఆర్థిక సంపదలను వెంటనే విడుదల చేయాలి. ఇది ఇరాన్ ఆర్థికతకు ముఖ్యమైన అంశం.

యుద్ధంలో జరిగిన భౌతిక, ఇతర నష్టాలకు పూర్తి నష్టపరిహారం చెల్లించాలి. ఇరాన్కు కలిగిన అన్ని ఖర్చులు, నష్టాలను అమెరికా భరించాలి.

హోర్ముజ్ జలసంధి మీద ఇరాన్ అధికారాన్ని పూర్తిగా గుర్తించాలి. గౌరవించాలి. ఈ జలసంది ద్వారా జరిగే సముద్ర రవాణాను ఇరాన్ నియంత్రించే హక్కును అంగీకరించాలి.

## అమెరికా దాడిపై ఇరాన్ నిరసన పాక్ వెళ్లే విమానంలో మినాబ్ మృతుల ఫోటోలు

ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాకర్ ఖలీబాఫ్ నేతృ త్వంలోని డెలిగేషన్ ఏప్రిల్ పదకొండవ తేదీన ఇస్లామాబాద్కు వెళ్లే విమానంలో రక్తం తడిసిన పాఠశాల బ్యాగులు, చిన్న షూస్, తెల్లటి పూలు, మినాబ్ బాధితుల ఫోటోలను తీసుకెళ్లింది. ఈ వస్తువులను విమానం ముందు వరుస సీట్లలో అమర్చారు. ఇవి యుద్ధం మాన వీయ నష్టాన్ని గుర్తు చేస్తూ అమెరికాతో జరిగే శాంతి చర్చలకు బలమైన సందేశం ఇచ్చాయి. ఫిబ్రవరి 28న ఇరాన్లోని మినాబ్లో ఒక ప్రాథమిక పాఠశాలపై జరిగిన దాడిలో 168 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు మ-రణించారని ఇరాన్ అధికారులు తెలిపారు. ఈ దాడిని అమెరికా-ఇజ్రాయెల్ దాడిగా ఇరాన్ వర్ణించింది. ఈ బాధి తుల స్మృతి కోసం ఈ డెలిగేషన్కు మినాబ్ 168 అని పేరు పెట్టారు. విమానానికి కూడా అదే పేరు పెట్టారు.

## పాక్ ప్రధానితో ఇరాన్ బృందం భేటీ

పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ఇరాన్ ప్రతినిధి బృం దం ఇస్లామాబాద్లో సమావేశమైంది. ఈ సమావేశం అమెరికా-ఇరాన్ యుద్ధం ముగింపు కోసం మధ్యవర్తిత్వం చేస్తున్న పాకిస్తాన్ పాత్రలో భాగంగా జరిగింది. ఇరాన్ వైపు నుంచి పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాగర్ ఘాలిబాఫ్. విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి నాయకత్వంలో ఉన్నత స్థాయి బృందం హాజరైంది. ఈ సమావేశంలో ఇరాన్ ప్రతిపాదించిన పది అంశాల ఆధారంగా చర్చలు జరిగాయి. కాల్పుల విరమణ స్థిరపరచడం, మరిన్ని ఘర్ష ణలునివారించడం వంటి అంశాలపై దృష్టి సారించారు. పాకిస్తాన్ వైపు నుంచి ప్రధాని షెహబాజ్ షరీఫ్, ఉప ప్రధాని ఇషాక్ దార్, సై న్యాధిపతి అసిమ్ మునీర్, తదితరులు సమావేశంలో పాల్గొన్నా రు. ఇరాన్ బృందం ఇస్లామాబాద్ చేరుకున్న తర్వాత ఈ సమావేశం జరిగింది.



## జేడీ వాన్స్ విమానానికి జెట్ ఫైటర్ల రక్షణ

అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ విమానానికి పాకిస్తాన్ యుద్ధ విమానాలు ఎస్కార్ట్ చేశాయి. అమెరికా ఉపాధ్యక్షుడు జేడి వాన్స్ నేతృత్వంలోని బృందం శనివారం ఇస్లామాబాద్కు చేరుకుం ది. ఈ సందర్భంగా జేడీ వాన్స్ ప్రయాణిస్తున్న అమెరికా వైమానిక దళానికి చెందిన విమానం పాకిస్తాన్ గగనతలంలోకి ప్రవేశించిన పుడు ఆ విమానానికి పాక్ వైమానిక దళానికి చెందిన ఐదు ఎఫ్-16 యుద్ధ విమానాలు ఎస్కార్ట్ చేశాయి. ఈ విమానం నూర్ ఖాన్ వై మానిక స్థావరంలో దిగింది. ఇది ఇస్లామాబాద్ సమీపంలో ఉంది. ఈ ఎస్కార్ట్ చాలా ముఖ్యమైన భద్రతా చర్యగా పరిగణించబడు తోంది. ఇది అధిక స్థాయి అతిథులకు ఇచ్చే గౌరవం. దీనికి సంబం ధించిన వీడియోలు వైరల్ అయ్యాయి. అందులో యుద్ధ విమానా లు అమెరికా విమానాన్ని రక్షిస్తూ వెళ్తున్నట్లు కనిపించాయి. జేడి వాన్తో పాటు మధ్యప్రాచ్యానికి అమెరికా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్న ర్ వంటి ముఖ్యులు కూడా వచ్చారు. వారికి పాకిస్తాన్ ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, సైన్యాధిపతి అసిమ్ మ-ునీర్, హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ స్వాగతం పలికారు.

## పాక్ ప్రధానితో జేడీ వాన్స్ భేటీ

పాకిస్తాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ సమావేశమయ్యారు. ఈ సమావేశం పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్లో జరిగింది. ఇరాన్తో శాంతి చర్చల ముందు ఈ భేటీ జరిగింది. అమెరికా తరపున వాన్తో పాటు ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్ కూడా హాజరయ్యారు. పాకిస్తాన్ తరపున ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి ఇషాక్ దార్, హోం మంత్రి మొహ్సిన్ నఖ్వీ, తదితరులు ఉన్నారు. సమావేశంలో రెండు దేశాల మధ్య సహకారం, ప్రాంతీయ శాంతి అంశాలపై చర్చ జరిగింది. అమెరికా-ఇరాన్ చర్చలు నిర్మాణాత్మకం గా జరగాలనే ఆశాభావాన్ని షరీఫ్ వ్యక్తం చేశారు. ప్రాంతంలో శాశ్వత శాంతికి చర్చలు మార్గం సుగమం చేస్తాయని అన్నారు.

## ఇరాన్ ఆస్తుల విడుదల లేదు రాయిటర్స్ వార్తపై అమెరికా స్పందన

వాషింగ్టన్: ఇరాన్ ఆస్తులను విడుదల చేయడం గురించి వచ్చి న వార్తను అమెరికా తిరస్కరించింది. రాయిటర్స్ వార్తాసంస్థ ప్రచు రించిన వార్త ప్రకారం ఖతార్లోనూ ఇతర విదేశీ బ్యాంకుల్లో స్తంభనకు గురైన ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి అమెరికా అంగీ కరించిందని ఇరాన్ వర్గాలు చెప్పాయి. ఇస్లామాబాద్లో జరుగుతు న్న చర్చల్లో ఇది ఒక డిమాండ్ అని కూడా తెలిపాయి. కానీ ఈ విష యాన్ని అమెరికా వెంటనే ఖండించింది. వైట్ హౌస్ నుంచి వచ్చిన ప్రకటనలో ఇది తప్పు, చర్చలు కూడా ఇంకా ప్రారంభం కాలేదు అని స్పష్టం చేసింది. ఇరాన్ ఆస్తులను విడుదల చేయడానికి ఎలాంటి ఒప్పందం కుదరలేదని తెలిపింది. ఈ ఆస్తుల విలువ ఆరు బిలియన్ డాలర్ల వరకు ఉన్నట్లు కొన్ని నివేదికలు చెబుతున్నాయి.

# లెబనాన్పై ఇజ్రాయెల్ అటాక్ 10 మంది మృతి, ఏడుగురికి గాయాలు

బీరుట్: లెబనాన్ దక్షిణ ప్రాంతంలోని నబతీహ్ నగరం సమీపంలో ఇజ్రాయెల్ సైన్యం జరిపిన వైమానిక దాడుల్లో 10 మంది మృతి చెందగా ఏడుగురు గాయపడ్డారు. స్థానిక అధికారులు అందించిన సమాచారం ప్రకారం దాడులు తీవ్రంగా ఉన్నాయి. ఒ క ప్రభుత్వ భవనం సమీపంలో లేదా సంబం ధిత ప్రాంతాల్లో ఈ దాడులు జరిగినట్లు వార్త లు వచ్చాయి. గాయపడిన వారిని స్థానిక ఆసు పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ దాడుల వల్ల పలు భవనాలు దెబ్బతిన్నాయి. ధూళి మేఘాలు ఆకాశాన్ని కప్పేశాయి. ఈ దాడులను లబనాన్ అధికారులు ఖండించారు. ఇటువంటి చర్యలు శాంతి ప్రయత్నాలకు ఆటం కం కలిగిస్తాయని వారు అభిప్రాయపడ్డారు. లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ సమాచారం ప్రకారం ఇటీవలి దాడుల్లో మొత్తం మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ఈ ఘటనలో మృతు లుచాలా మంది స్థానికనివాసులు లేదా భద్రతా సిబ్బంది అయి ఉండవచ్చని సూచనలు వచ్చాయి. ఇజ్రాయెల్ వైపు నుంచి ఇంకా అధికారిక వివరణ రాలేదు. లెబనాన్ అధ్యక్షుడు జోసెఫ్ అవున్ ఈ దాడులను తీవ్రంగా నిందించారు. ప్రభుత్వ సంస్థలపై దాడి చేయడం లెబనాన్ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తుం దని వారుచెప్పారు. ఈ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింతపెరిగాయి. స్థానికులు భయాందోళనలో ఉన్నారు. రెడ్ క్రాస్ సంస్థలు, వైద్య బృందాలు సహాయక చర్యలు చేపట్టాయి. గాయపడిన వారి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ ఘటన లెబనాన్ దక్షిణ భాగంలో జరిగిన ఇటీవలి దాడుల శ్రేణిలో భాగమని అంటున్నారు. సురక్షిత ప్రాంతాల కోసం ప్రజలు వెతుక్కుంటున్నారు.

## 14న ఇజ్రాయెల్-లెబనాన్ తొలి భేటీ

ఇజ్రాయెల్, లెబనాన్ అధికారుల మొదటి సమావేశం ఏప్రిల్ 14న అమెరికా రాజధాని వాషింగ్టన్లోని అమెరికా విదేశాంగ శాఖలో జరగనుంది. ఈ సమావేశం కాల్పుల విరమణపై ప్రకటన, రెండు దేశాల మధ్య చర్చలు ప్రారంభించడానికి తేదీ నిర్ణయించడం కోసం జరగనుంది. శుక్రవా రం రాత్రి ఇజ్రాయెల్, లెబనాన్ రాయబారులు అమెరికా రాయబారి సమక్షంలో మొదటి ఫోన్ కాల్ నిర్వహించారు.

ఆ కాల్ లో మంగళవారం సమావేశం జరపాలని అంగీకరించారు. లెబనా న్ అధ్యక్షుల కార్యాలయం ఈ విషయాన్ని ప్రకటించింది. ఈ సమావేశం ఇజ్రాయెల్, లెబనాన్ మధ్య మొదటి అధికారిక సంప్రదింపు లు అవుతాయి. రెండు దేశాల మధ్య దౌత్య సంబంధాలు లేవు. అమెరికా మధ్యవర్తిత్వంలో ఈ చర్చలు జరగనున్నాయి. హిజ్బుల్లా సమ స్యతో సంబంధం ఉన్న యుద్ధం నేపథ్యంలో ఈ పరిణామం చోటు చేసుకుంది. లెబనాన్తో చర్చలు ప్రారంభిం చాలని ఆదేశాలు ఇచ్చినట్లు ఇజ్రాయెల్ ప్రధాని తెలిపారు..



## నెట్‌ఫ్లిక్స్‌లోకి ఉస్తాద్ భగత్ సింగ్

పవన్ కల్యాణ్ హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్ భగత్ సింగ్'. హరీశ్ శంకర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా ఓటీటీ విడుదల తేదీని ఫిక్స్ చేసుకుంది. ఏప్రిల్ 16 నుంచి నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ కానుంది. గతంలో దీనికి సంబంధించి ఎన్నో వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. వాటికి చెక్ పెడుతూ తాజాగా నెట్‌ఫ్లిక్స్ దీనిపై అధికారిక ప్రకటన విడుదల చేసింది. దేవిశ్రీ ప్రసాద్, తమన్ సంగీతం అందించిన ఈ సినిమాలో పవన్‌కు జోడీగా రాశీఖన్నా, శ్రీలీల నటించారు. నల్లమలకు సమీపంలో ఓ గూడెం అది. అక్కడికి పాఠాలు బోధించేందుకు చంద్రశేఖర్ రావు (కె.ఎస్.రవికుమార్) అనే మాస్టారు వస్తారు. అక్కడి జనం కోసం తన జీతాన్ని, జీవితాన్ని అంకితం చేస్తాడు. కూలి పనులకు వెళ్లే పిల్లలు మళ్లీ చదువుల కోసం బడి బాట పట్టేలా చేస్తారు. ఆ ఊళ్లోనే పుట్టి పెరిగి అనాథగా ఉన్న చిన్నయ్యని చేరదీసి అతనికి సంరక్షకుడిగా మారి చదువు చెప్పిస్తాడు. ఆ కుర్రాడి భావాలు, అతనిలోని ఆవేశం గ్రహించి భగత్‌సింగ్ అని పేరు పెడతాడు. తన తండ్రిని ఉస్తాద్ అని పిలిచేవారని తన పూర్తి పేరును ఉస్తాద్ భగత్‌సింగ్ అని చెప్పుకొంటాడు ఆ కుర్రాడు. ఆ తర్వాత సేవాగుణం ఉన్న మాస్టారు రాజకీయాల్లోకి అడుగుపెట్టి ముఖ్యమంత్రి అవుతారు. చిన్నప్పటి ఉస్తాద్ భగత్‌సింగ్ పెద్దయ్యాక ఏసీపీ (పవన్‌కల్యాణ్) అవుతాడు. ముఖ్యమంత్రి అయిన తన గురువుకు ఎప్పుడూ రక్షణగా ఉంటుంటాడు. అయితే అసాంఘిక శక్తులతో సంబంధాలున్న చెదలమర్రి నల్లనాగప్ప (పార్తిబన్) ముఖ్యమంత్రి పీఠంపై కన్నేస్తాడు. చంద్రశేఖర్‌రావుని అంతం చేయాలని పథకం రచిస్తాడు. మరి నల్లనాగప్పని ఏసీపీ ఉస్తాద్ భగత్‌సింగ్ ఎలా ఎదుర్కొన్నాడు? ఉస్తాద్ జీవితంలోకి వచ్చిన లీల (శ్రీలీల), శ్లోక (రాశీఖన్నా) ఎవరు అన్నది చిత్ర కథ.

# వివాహం తర్వాత మళ్లీ షూటింగ్‌కు విజయ్-రష్మిక...

## 'రణబాలి' సెట్స్ పై సంబరాలు

వివాహ బంధంతో ఒక్కటైన తర్వాత నూతన దంపతులు విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న మళ్లీ కెమెరా ముందుకు వచ్చారు. తాము కలిసి నటిస్తున్న 'రణబాలి' సినిమా షూటింగ్‌లో ఈ జంట పాల్గొంది. పెళ్లి తర్వాత తొలిసారి సెట్స్‌లో అడుగుపెట్టిన వీరికి చిత్ర యూనిట్ ఘనంగా స్వాగతం పలికి, సంబరాలు జరిపింది. బొకేలు ఇచ్చిన యూనిట్ సభ్యులు విషెస్ తెలిపారు. అంతేకాదు, కొత్త జంటతో కేక్ కట్ చేయించి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర బృందం సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' చిత్రాల తర్వాత విజయ్, రష్మిక కాంబినేషన్‌లో వస్తున్న మూడో చిత్రమిది. వీరి పెళ్లి తర్వాత కలిసి నటిస్తున్న మొదటి సినిమా కావడంతో దీనిపై ప్రత్యేక ఆసక్తి నెలకొంది. రాహుల్ సాంకృత్యన్ దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రతిష్ఠాత్మక చిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా, టీ-సిరీస్ సమర్పిస్తోంది. పాన్-ఇండియా స్థాయిలో ఈ సినిమా రూపుదిద్దుకుంటోంది. 19వ శతాబ్దపు రాయలసీమ చారిత్రక సంఘటనల స్ఫూర్తితో ఈ చిత్రాన్ని పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కిస్తున్నారు. ఇందులో విజయ్ 'రణబాలి' అనే శక్తిమంతమైన పాత్రలో కనిపించనుండగా, రష్మిక 'జయమ్మ' పాత్రను పోషిస్తోంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన కీలక షెడ్యూల్‌ను రాయలసీమ ప్రాంతంలో పూర్తి చేశారు. అద్భుతమైన తారాగణం, భారీ నిర్మాణ విలువలతో తెరకెక్కుతున్న 'రణబాలి' చిత్రాన్ని సెప్టెంబర్ 11న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ఇప్పటికే ప్రకటించారు.






## బులుగు బికినీలో ప్రగ్యా

టాలీవుడ్ అందాల భామ ప్రగ్యా జైస్వాల్ ప్రస్తుతం మాల్దీవుల వెకేషన్‌లో విహరిస్తూ తన అభిమానులకు కనువిందు చేస్తోంది. నీలిరంగు బికినీలో సముద్రపు తీరాన దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసిన ఈ భామ దీనికి అందమైన క్యాప్షన్ ఇచ్చింది. --ప్యారడైజ్ నుంచి చివరి ఫోటో-- అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఈ ఫోటోల్లో ప్రగ్యా తన గ్లామర్‌తో నెటిజన్లను కట్టిపడేస్తోంది. కేవలం విహారయాత్ర కోసమే కాకుండా.. అక్కడి రిసార్టులకు పెద్ద ఎత్తున ప్రమోషన్స్ చేస్తూ మాల్దీవుల పర్యాటకాన్ని తనదైన శైలిలో ప్రోత్సహిస్తోంది. కరోనా మహమ్మారి కారణంగా గత కొన్నేళ్లుగా కుదేలైన పర్యాటక రంగం.. ముఖ్యంగా మాల్దీవుల్లోని ఎగ్జోటిక్ రిసార్టులు ఇప్పుడు తిరిగి పుంజుకుంటున్నాయి. ప్రగ్యా వంటి సెలబ్రిటీలు చేసే ఇటువంటి ప్రమోషన్స్ వల్ల పర్యాటకుల తాకిడి పెరిగి అక్కడి హోటళ్లు, రిసార్టుల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా వర్ధిల్లుతోంది. బాలీవుడ్ నుంచి టాలీవుడ్ వరకు పలువురు కథానాయికలు మాల్దీవుల రిసార్టుల ఆఫర్లను అందిపుచ్చుకుంటూ.. ఆ దీవుల అందాలను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు. ప్రగ్యా జైస్వాల్ గతంలోనూ తన సోషల్ మీడియా వేదికగా పలు అంతర్జాతీయ పర్యాటక ప్రాంతాలను ప్రమోట్ చేసింది. దుబాయ్, యూరోప్‌లోని కొన్ని బీచ్ రిసార్టులతో పాటు గోవాలోని లగ్జరీ హోటళ్ల కోసం ప్రగ్య గ్లామరస్ ఫోటోషూట్‌లలో పాల్గొంది. ముఖ్యంగా సముద్ర తీర ప్రాంతాల్లో బికినీలతో చేసే ప్రమోషన్స్ బ్రాండ్ వాల్యూను పెంచడమే కాకుండా.. పర్యాటకులలో ఆ లొకేషన్లపై విపరీతమైన ఆసక్తి పెరిగింది. ఈ రకమైన -ట్రావెల్ ఇన్‌ఫ్లుయెన్సింగ్- ఇప్పుడు సినీ తారలకు ఒక ప్రధాన ఆదాయ వనరుగా మారింది.



## ప్యారడైజ్ నుంచి కాయదు లోహర్ లుక్

నేచురల్ స్టార్ నాని, దర్శకుడు శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'ది ప్యారడైజ్' నుంచి ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. ఈ చిత్రంలో హీరోయిన్‌గా నటిస్తున్న కాయదు లోహర్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆమెకు శుభాకాంక్షలు తెలుపుతూ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. ఈ పోస్టర్‌లో కాయదు రెట్రో లుక్‌లో అలరిస్తుంది. ఇక 'దసరా' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత నాని శ్రీకాంత్ ఓదెల కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రానికి రాక్‌స్టార్ అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తుండగా.. సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. సికింద్రాబాద్ స్లమ్ ఏరియా నేపథ్యంలో పీరియడ్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఇందులో నాని 'జడల్' అనే ఊర మాస్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ సినిమాలో మోహన్ బాబు, రాఘవ్ జుయల్, సోనాలి కులకర్ణి వంటి ప్రముఖ నటీనటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన 'రా స్టేట్‌మెంట్' గ్లింప్స్ సినిమాపై భారీ అంచనాలను పెంచింది.



## ఆ స్టార్ హీరోకి జోడీగా సాహో బ్యూటీ!

బాలీవుడ్‌లో విభిన్నమైన కథలను ఎంచుకుంటూ తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న హీరో విక్కీ కౌశల్. ప్రస్తుతం ఆయన అమర్ అశ్వత్థామ వంటి పౌరాణిక - చారిత్రక నేపథ్యం ఉన్న చిత్రాలపై దృష్టి సారించారు. ఈ క్రమంలోనే -మహావతార్- అనే భారీ ప్రాజెక్టును పట్టాలెక్కించబోతున్నారు. ఈ సినిమాలో విక్కీ కౌశల్ సరసన నటించేందుకు శ్రద్ధా కపూర్‌తో చిత్ర బృందం సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం. ఈ ప్రచారంతో అభిమానుల్లో సరికొత్త కాంబినేషన్ పై ఆసక్తి నెలకొంది. ఇప్పటి వరకూ విక్కీ కౌశల్ - శ్రద్ధా కపూర్ ఇంతవరకు వెండితెరపై కలిసి నటించలేదు. ఇద్దరూ తమదైన శైలిలో నటనను పండించగల ప్రతిభావంతులు. -సాహో- చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు కూడా దగ్గరైన శ్రద్ధ గ్లామర్ పాత్రలతో పాటు నటనకు ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేయడంలో దిట్ట. విక్కీ కౌశల్ పీరియాడిక్ లుక్స్‌లో పరకాయ ప్రవేశం చేస్తారనే పేరుంది. ఈ నేపథ్యంలో ఇద్దరూ ఒకే ఫ్రేమ్‌లో కనిపిస్తే ఆ కెమిస్ట్రీ వెండితెరపై అద్భుతమైన మ్యాజిక్‌ను క్రియేట్ చేయడానికి అవకాశం ఉంది. -మహావతార్- చిత్రం భారీ బడ్జెట్‌తో, ఉన్నత సాంకేతిక విలువలతో రూపొందుతోంది. ఇదొక చారిత్రక నేపథ్యం ఉన్న కథ కావడంతో పాత్రల ఎంపిక విషయంలో దర్శకుడు చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. శ్రద్ధా కపూర్ తనదైన రాజసంతో ఈ చిత్రంలోని పాత్రకు పూర్తి న్యాయం చేస్తుందని భావించి ఆమెను సంప్ర దించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ప్రాథమిక చర్చలు ముగిశాయని త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉందని బాలీవుడ్ వర్గాల సమాచారం. సాధారణంగా పెద్ద సినిమాల్లో కొత్త కాంబినేషన్లు ప్రేక్షకులను థియేటర్లకు రప్పించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. రొటీన్ జంటల కంటే ఎప్పుడూ చూడని నటీనటులు కలిసి నటిస్తే ఆ సినిమాకు వచ్చే క్రేజ్ వేరుగా ఉంటుంది. విక్కీ కౌశల్ సీరియస్ పర్ఫార్మెన్స్‌కు శ్రద్ధా కపూర్ చరిష్మా తోడైతే అది సినిమాకు విజువల్ పరంగా , మార్కెట్ పరంగా ప్లస్ అవుతుంది. ఈ ప్రాజెక్ట్ ఖరారైతే ఏడాది బాలీవుడ్ నుండి రాబోయే క్రేజీ చిత్రాలలో ఇదొకటిగా నిలుస్తుంది.

# పంజాబ్ చేతిలో రైజర్స్ ఓటమి

## రాణించిన శ్రేయాస్, ప్రియాంశ్, ప్రభ్‌సిమ్రన్

## అభిషేక్ ప్రదర్శన వృథా




ముల్లాన్‌పూర్: ఐపీఎల్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ వరుస ఓటముల పరంపర కొనసాగుతున్నది. ప్రత్యర్థి ముందు భారీ లక్ష్యాన్ని నిర్దేశించినా..కాపాడుకోలేక ఓటమివైపు నిలుస్తున్నది. శనివారం డబుల్ హెడర్‌లో భాగంగా జరిగిన తొలి పోరులో సన్‌రైజర్స్‌పై పంజాబ్ కింగ్స్ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. హైదరాబాద్ నిర్దేశించిన 220 పరుగుల లక్ష్యఛేదనలో పంజాబ్ 4 వికెట్లు కోల్పోయి 18.5 ఓవర్లలో 223 పరుగులు చేసింది. కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(33 బంతుల్లో 69 నాటౌట్, 5ఫోర్లు, 5సిక్స్‌లు) అజేయ అర్ధసెంచరీకి తోడు ఓపెనర్లు ప్రియాంశ్ (20 బంతుల్లో 57, 5ఫోర్లు, 5సిక్స్‌లు), ప్రభ్‌సిమ్రన్‌సింగ్(25 బంతుల్లో 51, 4ఫోర్లు, 4సిక్స్‌లు) అర్ధసెంచరీలతో పంజాబ్ అలవోక విజయాన్ని ఖాతాలో వేసుకుంది. పసలేని రైజర్స్ బౌలింగ్‌ను అలవోకగా ఎదుర్కొంటూ పంజాబ్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ప్రియాంశ్, ప్రభ్‌సిమ్రన్ దూకుడైన ఆటతీరుతో జట్టుకు మెరుగైన శుభారంభాన్ని అందించారు. శివాంగ్‌కుమార్(3/33) మూడు వికెట్లతో ఆకట్టుకున్నాడు. తొలుత అభిషేక్‌శర్మ(28 బంతుల్లో 74, 5ఫోర్లు, 8సిక్స్‌లు) ధనాధన్ అర్ధసెంచరీతో హైదరాబాద్ నిర్ణీత 20ఓవర్లలో 219/6 స్కోరు చేసింది. పంజాబ్ బౌలర్లను ఉతికిఆరేస్తూ అభిషేక్ ఫోర్లు, సిక్స్‌లతో విరుచుకుపడ్డాడు.

### పంజాబ్ అలవోకగా..

లీగ్‌లో మంచి ఫామ్‌మీదున్న యువ ఓపెనర్ల ప్రియాంశ్, ప్రభ్‌సిమ్రన్..హైదరాబాద్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొంటూ బౌండరీలతో దుమ్మురేపారు. స్పిన్నర్ హర్ష్ దూబే తొలి ఓవర్‌లోనే పంజాబ్ విధ్వంస రచనకు తెరలేపింది. ఏకంగా 18 పరుగులతో తమ ఉద్దేశం ఏంటో చెప్పకనే చెప్పింది. దూబేతో పాటు ఉనద్కత్, మలింగను పంజాబ్ ఓపెనర్లు గట్టిగా అరుసుకున్నారు. మలింగ తన ఓవర్‌లో 17 పరుగులు సమర్పించుకుంటే..హర్షల్‌ను లక్ష్యంగా చేసుకుంటూ ప్రియాంశ్ 6, 6, 4,4తో ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఈ క్రమంలో 16 బంతుల్లోనే ప్రియాంశ్ అర్ధసెంచరీ మార్క్ అందుకోగా, పంజాబ్ పవర్ ప్లే ముగిసే సరికి వికెట్ కోల్పోకుండా 93 పరుగులు చేసింది. సాఫీగా సాగుతున్న ఇన్నింగ్స్‌ను చైనామన్ స్పిన్నర్ శివాంగ్ కుమార్ దెబ్బకొట్టాడు. తొలుత ప్రియాంశ్ ఔట్ కాగా తొలి వికెట్‌కు 99 పరుగుల భాగస్వామ్యానికి బ్రేక్ పడింది. 18 పరుగుల వ్యవధిలో ప్రభ్‌సిమ్రన్‌ను శివాంగ్ తన ఖాతాలో వేసుకున్నాడు. ఫస్ట్‌డౌన్‌లో వచ్చిన కూపర్ కనోలి(11) కూడా ఎక్కువసేపు క్రీజులో నిలదొక్కుకోలేకపోయాడు. నేహాల్




వధేరా(14) నిరాశపరిచినా..అయ్యర్...శశాంక్(16 నాటౌట్)తో కలిసి గెలుపు లాంఛనాన్ని పూర్తి చేశాడు. 24 బంతుల్లో అయ్యర్ ఫిఫ్టి మార్క్ అందుకున్నాడు. మరో ఓవర్ మిగిలుండగానే పంజాబ్ గెలుపు వాకిట నిలిచింది.

### అభిషేక్ ధనాధన్:

తొలుత బ్యాటింగ్‌కు దిగిన హైదరాబాద్‌కు అభిషేక్ అదిరిపోయే ఆరంభాన్ని ఇచ్చాడు. బౌలర్ ఎవరన్నది లెక్కచేయకుండా అభిషేక్ బౌండరీలతో విరుచుకుపడ్డాడు. పవర్‌ప్లే ముగిసే సరికి సన్‌రైజర్స్ 105 పరుగులు చేసింది. ఈ క్రమంలో 18 బంతుల్లో అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్న అభిషేక్‌కు హెడ్ చక్కని సహకారం అందించాడు. వీరిద్దరు పోటాపోటీగా పరుగులు సాధించడంతో 8.1 ఓవర్లలో 120 పరుగులు చేసిన హైదరాబాద్‌ను శశాంక్‌సింగ్ దెబ్బతీశాడు. ఒకే ఓవర్‌లో ఇద్దరిని ఔట్ చేసి పంజాబ్‌ను పోటీలోకి తీసుకొచ్చాడు. ఆ తర్వాత అదే దూకుడు కొనసాగించలేకపోయిన సన్‌రైజర్స్ 219 పరుగులకు పరిమితమైంది.

### సంక్షిప్త స్కోర్లు

హైదరాబాద్: 20 ఓవర్లలో(అభిషేక్ 74, క్లాసెన్ 39, శశాంక్ 2/20, అర్ష్‌దీప్ 2/50),

పంజాబ్: 18.5 ఓవర్లలో 223/4(అయ్యర్ 69 నాటౌట్, ప్రియాం శ్ 57, శివాంగ్ 3/33, దూబే 1/38).

# శాంసన్ ధమాకా .. చెన్నై బోణీ



### ఢిల్లీపై విజయం

చెన్నై: హమ్మయ్య..ఐపీఎల్‌లో ఎట్టకేలకు ఐదుసార్లు చాంపియన్ చెన్నై సూపర్‌కింగ్స్ బోణీ కొట్టింది. వరుసగా మూడు మ్యాచ్‌ల్లో ఓడి అభిమానులను ఘోరంగా నిరాశపరిచిన చెన్నై సొంత ఇలాఖాలో జూలు విదిల్చింది. శనివారం జరిగిన పోరులో చెన్నై 23 పరుగుల తేడాతో ఢిల్లీ క్యాపిటల్స్‌పై అద్భుత విజయం సాధించింది. తొలుత శాంసన్(56 బంతుల్లో 115 నాటౌట్, 15ఫోర్లు, 4సిక్స్‌లు) అజేయ సెంచరీతో చెన్నై 20 ఓవర్లలో 212/2 స్కోరు చేసింది. బ్యాటింగ్ భారాన్ని తనపై వేసుకున్న శాంసన్ రాణించడంతో చెన్నై భారీ స్కోరు అందుకుంది. యువ బ్యాటర్ ఆయూశ్ మాత్రె(36 బంతుల్లో 59, 3ఫోర్లు, 4సిక్స్‌లు) మరోమారు అవకాశాన్ని చక్కగా అందిపుచ్చుకున్నాడు. గత మ్యాచ్‌ల వైఫల్యాలను చెరిపేస్తూ ఓపెనర్లు శాంసన్, రుతురాజ్ గైక్వాడ్(15) చెన్నైకి చక్కని శుభారంభాన్ని అందించారు. వీరిద్దరు ఢిల్లీ బౌలింగ్‌ను చాకచక్యంగా ఎదుర్కొంటూ తొలి వికెట్‌కు 62 పరుగులు జోడించారు. అక్షర్ బౌలింగ్‌లో రుతురాజ్ ఔటైనా శాంసన్ తన దాడిని తగ్గించలేదు.

మాత్రెతో కలిసి పతాక స్థాయికి తీసుకెళ్లాడు. ఇద్దరు పోటాపోటీగా పరుగులు సాధించడంతో చెన్నై 10.4 ఓవర్లలో 100 పరుగులకు చేరుకుంది. ఈ క్రమంలో శాంసన్ 26 బంతుల్లో అర్ధసెంచరీ పూర్తి చేసుకోగా, మాత్రె 27 బంతుల్లో మార్క్ అందుకున్నాడు. ఈ ఇద్దరు ఢిల్లీ బౌలర్లకు పరీక్ష పెట్టగా, మాత్రె రిటైర్డ్‌హర్ట్‌తో వెనుదిరిగినా..ఆఖర్లో శివమ్ దూబే(20 నాటౌట్)తో కలిసి శాంసన్..ఐపీఎల్‌లో నాలుగో సెంచరీని తన పేరిట లిఖించుకున్నాడు. అక్షర్‌కు ఏకైక వికెట్ దక్కింది. లక్ష్యఛేదనలో రాహుల్(18), నిస్సనక(41) మెరుగ్గా ఆడారు. ఈ ఇద్దరు తొలి వికెట్‌కు 61 పరుగులు జోడించగా, ఓవర్ వ్యవధిలోనే ఔట్ కావడంతో ఢిల్లీ గెలుపు అవకాశాలు దెబ్బతిన్నాయి. రిజ్వి(6), అక్షర్(1), మిల్లర్(17) ఇలా వచ్చి అలా వెళ్లగా స్టబ్స్(38 బంతుల్లో 60, 4ఫోర్లు, 3సిక్స్‌లు) వీరోచిత అర్ధసెంచరీ జట్టును గెలుపు తీరాలకు చేర్చలేకపోయింది. మరో ఎండ్‌లో సహకారం లేకపోవడంతో స్టబ్స్ పోరాటం వృథా అయ్యింది. ఓవర్టన్(4/18), కంబోజ్(3/35) ఢిల్లీని దెబ్బతీశారు. శాంసన్‌కు 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' దక్కింది.

### సంక్షిప్త స్కోర్లు

చెన్నై: 20 ఓవర్లలో 212/2(శాంసన్ 115 నాటౌట్, మాత్రె 59, అక్షర్ 1/39), ఢిల్లీ: 20 ఓవర్లలో 189 ఆలౌట్(స్టబ్స్ 60, నిస్సనక 41, ఓవర్టన్ 4/18, కంబోజ్ 3/35)



# ఆయుష్ సంచలనం

## వరల్డ్ నంబర్‌వన్‌పై అద్భుత విజయం

## ఆసియా చాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు

నింగ్బో(చైనా): బ్యాడ్మింటన్ ఆసియా చాంపియన్‌షిప్‌లో భారత యువ షట్లర్ ఆయూష్ శెట్టి సంచలనం సృష్టించాడు. అసలు ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన ఆయూష్ అద్భుత విజయాలతో ప్రత్యర్థులను చిత్తుచేస్తున్నాడు. శనివారం జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో ఆయూష్ 10-21, 21-19, 21-17తో టాప్‌సీడ్, ప్రపంచ చాంపియన్ కున్లావత్ వితిద్సర్న్‌పై చిరస్మరణీయ విజయం సాధించాడు. టోర్నీ ఆసాంతం తనదైన దూకుడు కనబరుస్తున్న ఆయూష్ సెమీస్‌లో అదే ఒరవడి కొనసాగించాడు. తద్వారా 60 ఏండ్ల తర్వాత ఫైనల్‌కు అర్హత సాధించిన తొలి భారత షట్లర్‌గా శెట్టి నిలిచాడు. 1965లో పురుషుల సింగిల్స్‌లో స్వర్ణం గెలిచిన ఏకైక భారత ప్లేయర్‌గా దినేశ్ ఖన్నా నెలకొల్పిన రికార్డును ఇప్పటికీ ఎవరూ తుడిచిపెట్టలేకపోయారు. మ్యాచ్ విషయానికొస్తే 75 నిమిషాల పాటు సాగిన పోరులో తొలి గేమ్ కోల్పోయిన ఆయూష్..రెండో గేమ్ నుంచి పుంజుకుని పోటీలోకి వచ్చాడు. తొలి గేమ్ తప్పిదాలను పునరావృతం చేయకుండా ముందుకు సాగిన శెట్టి చిరస్మరణీయ విజయంతో చరిత్రకు అడుగు దూరంలో నిలిచాడు.


# భారత్‌కు స్వర్ణం



ప్యూబ్లా(మెక్సికో): ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్-1లో భారత్ పసిడి పతకంతో మెరిసింది. శనివారం జరిగిన మహిళల కాంపౌండ్ టీమ్ ఈవెంట్‌లో భారత త్రయం వెన్నెం జ్యోతిసురేఖ, మధుర, ప్రగతి 233-232తో అమెరికాపై ఉత్కంఠ విజయాన్ని సాధించింది. తొలి రౌండ్ నుంచే భారత్, అమెరికా ఢీ అంటే ఢీ అన్నట్లు పోటీపడ్డాయి. తొలి రౌండ్‌లో భారత్ 59-58తో అమెరికాపై స్వల్ప ఆధిక్యం ప్రదర్శించగా, రెండో రౌండ్‌లో ఆధిక్యం 114-117 తగ్గింది. అయితే మూడో రౌండ్ ముగిసే సరికి 173-174తో స్వల్ప వెనుకంజలో ఉన్న భారత్ చివర్లో ఆరు పది పాయింట్లు ఖాతాలో వేసుకోవడంతో పసిడి ఖాతాలో చేరింది.

# సుజీత్, అభిమన్యు పసిడి పట్టు

## ఆసియా సీనియర్ రెజ్లింగ్ టోర్నీ



బిష్కెక్: ఆసియా సీనియర్ రెజ్లింగ్ చాంపియన్‌షిప్‌లో భారత రెజ్లర్లు పతక జోరు కనబరుస్తున్నారు. వేర్వేరు విభాగాల్లో యువ రెజ్లర్లు సుజీత్, అభిమన్యు పసిడి పతకాలతో మెరిశారు. శనివారం జరిగిన పురుషుల ఫ్రీస్టయిల్ 65కిలోల ఫైనల్లో వరల్డ్ చాంపియన్ సుజీత్ 8-1 తేడాతో ఉమిద్‌జోన్ జలోలోవ్(ఉజ్బెకిస్థాన్)పై ఘన విజయం సాధించాడు. తొలి గేమ్ ఇద్దరు హోరాహోరీగా తలపడ్డా..కీలకమైన రెండో గేమ్‌లో సుజీత్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించాడు. మరోవైపు 70కిలోల ఫైనల్లో అభిమన్యు 5-3తో తుల్గా తుమర్‌పై అద్భుత విజయం సాధించాడు. 79కిలోల విభాగం తుది పోరులో సందీప్ 1-2తో ఓడి రజతంతో సరిపెట్టుకున్నాడు.

# పూలే ఆశయాలకు భిన్నంగా కాంగ్రెస్ పాలన: బండి సంజయ్

హైదరాబాద్, ఏప్రిల్ 11: అణచివేతపై తిరుగుబాటుకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన మహాత్మా జ్యోతిరావు పూలే బడుగు, బలహీన వర్గాలకు కొండంత ధైర్యాన్ని నింపిన మహనీయుడని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. శనివారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పూలే సేవలను స్మరించుకున్నారు. చదువు, ఆర్థిక అభివృద్ధి ద్వారానే సమాజం ఎదుగుతుందని విశ్వసించిన పూలే, ఆ లక్ష్య సాధన కోసం జీవితాంతం కృషి చేశారని తెలిపారు. కుల వివక్షపై పోరాడుతూ, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చారని, మహిళల విద్య కోసం నిరంతరం శ్రమించారని కొనియాడారు. దీనబంధు పత్రిక ద్వారా బీదల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన పూలే, సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యా ఉద్యమాన్ని ముందుకు నడిపి అనేక పాఠశాలలను స్థాపించారని గుర్తుచేశారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. అయితే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూలే ఆశయాలకు విరుద్ధంగా పాలన సాగిస్తోందని విమర్శించారు. ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని పేర్కొన్నారు. అక్షరాస్యతలో తెలంగాణ జాతీయ సగటుకంటే వెనుకబడటం ఆందోళనకరమన్నారు.




ఆరోగ్యశ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో పేదలకు చికిత్సలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్రభుత్వ భూముల విక్రయాలతో భవిష్యత్తు తరాలకు నష్టం జరుగుతోందని అన్నారు. పూలే ఆశయాలను మాటల్లో కాకుండా కార్యరూపంలో చూపాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

# అల్ఫోర్స్ బిజినెస్ కాన్సెప్ట్స్ కార్యక్రమం అబ్బురపరిచింది

కరీంనగర్, ఏప్రిల్ 10: విద్యార్థులకు వ్యాపార లావాదేవీలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వినూత్నంగా నిర్వహించిన "అల్ఫోర్స్ బిజినెస్ కాన్సెప్ట్స్" కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. రోజువారీ జీవితంలో వ్యాపారం కీలక పాత్ర పోషిస్తుందని, చిన్ననాటి నుంచే విద్యార్థులకు డబ్బు విలువ, వ్యాపార విధానాలపై అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో వారు ఆర్థికంగా ఎదగగలరని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో వ్యాపార రంగం కీలకమని, దేశ విదేశాల్లో ట్రేడింగ్ ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు సృజనాత్మకంగా వివిధ వ్యాపార నమూనాలను ప్రదర్శించారు. సారీస్, దుస్తులు, ఇమిటేషన్ జ్యువెలరీ, క్రాఫ్ట్ వస్తువులు, స్టేషనరీ, పర్ఫ్యూమ్స్ వంటి స్టాళ్లతో పాటు ఫుడ్ కోర్ట్‌లో పాప్కార్న్, పానీపూరి, సమోసా, ఐస్‌క్రీమ్, ఫ్రూట్ సలాడ్, చెరుకు రసం, బట్టర్ మిల్క్ వంటి వంటకాల స్టాళ్లు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రూపొందించిన ప్రదర్శనలు నిజమైన మార్కెట్ వాతావరణాన్ని తలపించాయి. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభను




చూసి అతిథులు అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించిన తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే సేవలు చిరస్మరణీయం

## మున్సిపల్ చైర్‌పర్సన్ దండి లక్ష్మి

## హుస్నాబాద్‌లో ఘనంగా పూలే జయంతి వేడుకలు


హుస్నాబాద్,జనత న్యూస్: దేశంలో సామాజిక సంస్కరణలకు పునాది వేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని హుస్నాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ దండి లక్ష్మి అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో పూలే జయంతి వేడుకలను పురపాలక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ దండి లక్ష్మి, వైస్ చైర్‌పర్సన్ చిత్తారి పద్మ, కౌన్సిలర్లు కలిసి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం చైర్‌పర్సన్ మాట్లాడుతూ.. దళితులు, మహిళలు, వెనుకబడిన వర్గాల విద్యాభివృద్ధి కోసం పూలే చేసిన కృషి వెలకట్టలేనిదని కొనియాడారు.సమానత్వం, విద్యా హక్కు, సామాజిక న్యాయం కోసం ఆయన జీవితాంతం పోరాడారని, నేటి సమాజానికి ఆయన ఆశయాలు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు చెన్నబోయిన



అనూష, బూరుగు లత, బొల్లిశెట్టి రాజు, భూక్యా సంపత్, సావుల మంజుల, పూదరి వరప్రసాద్, కేశవేణి రమేష్, బొల్లి శ్రీనివాస్, ఆకుల రజిత, వైద్యం కిరణ్ ప్రసాద్, గాదెపాక రవీందర్, సుప్రజ, స్వరూపలతో పాటు శానిటరీ ఇన్‌స్పెక్టర్ బాల ఎల్లం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్‌లోనే ఇంటర్ ఫలితాలు.. మీసేవ సేవల విస్తరణ

హైదరాబాద్, ఏప్రిల్ 11: రేపటి నుంచి ఇంటర్మీడియట్ ఫలితాలను మీసేవ వాట్సాప్ ద్వారా మొబైల్‌లోనే పొందే సౌకర్యం అందుబాటులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మీసేవ వాట్సాప్/చాట్‌బాట్ ప్లాట్‌ఫామ్ ద్వారా విద్యార్థులు సులభంగా తమ ఫలితాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చని అధికారులు తెలిపారు. ఐటీఈడసీ శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు దార్శనికతలో 2025 నవంబర్ 18న ప్రారంభమైన ఈ ప్లాట్‌ఫామ్ ఇప్పటికే 580కి పైగా ప్రభుత్వ సేవలను అందిస్తూ వేగంగా విస్తరిస్తోంది. ప్రజలు వాట్సాప్‌లో 8096958096 నంబర్‌కు మెసేజ్ పంపడం ద్వారా ఈ సేవలను వినియోగించుకోవచ్చు. తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు విద్యార్థులు ఏప్రిల్ 12 నుంచి తమ ఫలితాలను నేరుగా వాట్సాప్ ద్వారా పొందవచ్చు. ఇందుకు




పోర్టల్‌లో లాగిన్ కావాల్సిన అవసరం లేకుండా, సేవా కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా సౌకర్యం కల్పించారు. విద్యార్థులు ముందుగా 8096958096 నంబర్‌ను "MeeSeva Telangana"గా సేవ్ చేసుకుని, వాట్సాప్‌లో "Hi" మెసేజ్ పంపాలి. అనంతరం "BIE Exam Result" ఎంపిక చేసుకుని, రోల్ నంబర్, సంవత్సరం, స్ట్రీమ్ వివరాలు నమోదు చేస్తే ఫలితం తక్షణమే అందుతుంది. ఇంతకుముందు కూడా ఇదే ప్లాట్‌ఫామ్ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఇంటర్, ఎస్ఎస్సి హాల్ టిక్కెట్లను సులభంగా పొందినట్లు అధికారులు పేర్కొన్నారు. మీసేవ వాట్సాప్ ప్లాట్‌ఫామ్ ప్రజలకు మరింత చేరువగా పరిపాలనను తీసుకెళ్లే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నదని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

# పులే జీవితం స్ఫూర్తి దాయకం.

**ఆది శ్రీనివాస్, విప్.**



సిరిసిల్ల. ఏప్రిల్ 11. జనత న్యూస్. మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం స్ఫూర్తి దయకమని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలోని మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. జయంతి సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అట్టడుగు వర్గాల ప్రజలలో విద్య అవసరాన్ని గుర్తించి విద్య వ్యాప్తి కోసం పూలే ఎనలేని కృషి చేశారని అన్నారు. పులే జీవితం స్ఫూర్తి దయకమని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, డిసిసి అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి.

**నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ గరిమ అగర్వాల్.**



సిరిసిల్ల, ఏప్రిల్ -11 జనత న్యూస్.మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జ్యోతిరావు పూలే సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీఓ వెంకటేశ్వర్లు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, సిరిసిల్ల తహసీల్దార్ మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకంగా ఏటీఎం మాయం.

**రాజన్న సిరిసిల్ల జిల్లాలో కలకలం రేపిన ఘటన.**



సిరిసిల్ల. ఏప్రిల్ 11. జనత న్యూస్. అనేక రకాల చోరీల గురించి విని ఉంటాం. అయితే ఏకంగా దొంగలు ఏటీఎం నే మాయం చేసి ఎత్తుకెల్లి ఎత్తుకెల్లిన ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట్ మండల కేంద్రంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. కలకలం రేపింది. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఎస్బిఐ ఎటిఎం అపహరణకు గురైంది. ఏటీఎం కేంద్రం కూడా పోలీస్ స్టేషన్ కు కూతవేటు దూరంలో ఉండడం గమనార్ధం. సంఘటన జిల్లాలో కలకలం రేపింది. పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. సాక్షాత్తు ఎస్పి మహేష్ బిగితే సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఏటీఎం ను మాయం చేసి లాకర్ ను బద్దలు కొట్టి ఏటీఎం మిషన్ బాడీని ఎల్లారెడ్డిపేట మండలం లోని అక్కపెల్లి సమీపంలో వదిలేసి వెళ్లారు. ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చేపట్టాయి.



# హిందూ ఐక్యత దేశ రక్షణకు పునాది: పాక సత్యనారాయణ





కరీంనగర్, ఏప్రిల్ 10: హిందువుల ఐక్యత జాతీయ సమైక్యతకు, దేశ రక్షణకు, సామాజిక సామరస్యానికి పునాది వంటిదని ఆర్ఎస్ఎస్ విభాగ్ కార్యవాహ పాక సత్యనారాయణ తెలిపారు. తిమ్మాపూర్ మండలం పర్లపల్లి ఉపమండలంలోని నల్లగొండలో శ్రీ సీతారామ లక్ష్మీనరసింహ స్వామి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన హిందూ సమ్మేళనంలో ఆయన ప్రధాన వక్తగా పాల్గొని మాట్లాడారు. హిందువుల ఐక్యత సనాతన ధర్మ పరిరక్షణకు, సమాజ బలపరిస్థితికి అత్యంత అవసరమని పేర్కొన్నారు. కుల, ప్రాంతీయ విభేదాలను పక్కనపెట్టి అందరూ ఒకే కుటుంబంగా భావించి హిందూ ధర్మం, సంస్కృతి, ఆధ్యాత్మిక విలువలను కాపాడుకోవాలని సూచించారు. రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ స్థాపనకు 100 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా, శతాబ్ది ఉత్సవాల భాగంగా పంచ పరివర్తన్ కార్యక్రమాల ద్వారా సమాజంలో చైతన్యం తీసుకువెళ్తున్నామని తెలిపారు. సామాజిక సమరసత, సంస్కృతి పరిరక్షణ, పర్యావరణ సంరక్షణ, కుటుంబ ప్రబోధన్, పౌర నియమావళి వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని వివరించారు. ఈ సందర్భంగా జిల్లా సామాజిక సమరత మహిళా సహ ప్రముఖ్ తిపర్తి రమాదేవి, వేద పండితులు ఊరుమడ్ల శ్రీనివాస శర్మ, సంకసానంద సరస్వతి స్వామి తదితరులు మాట్లాడుతూ సనాతన ధర్మం పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దేశభక్తి, జాతీయ భావం పెంపొందించుకోవాలని, విదేశీ ప్రభావాలను ఎదుర్కొనేందుకు సమాజ ఐక్యత అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు, సామాజిక సమరత నాయకులు, ఉత్సవ సమితి బాధ్యులు, ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హైవేపై నిలిపిన వాహనాలే టార్గెట్

## డీజిల్ దొంగల ముఠాను అరెస్ట్ చేసిన పోలీసులు

## వేయి లీటర్ల డీజిల్ సహా వాహనాలు స్వాధీనం

**నల్గొండ,ఏప్రిల్11 :** రోడ్డుపక్కన నిలిపి ఉంచిన వాహనాల్లో డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. ఆరుగురు అంతరాష్ట్ర దొంగల ముఠాను నల్గొండ పోలీసులు పట్టుకున్నారు. నిందితులలో ఓ మైనర్ కూడా ఉన్నాడు. ఆ ముఠా నుంచి 1000 లీటర్ల డీజిల్ సహా.. రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. వీరిపై తెలుగు రాష్ట్రాల్లో 20కి పైగా డీజిల్ దొంగతనాల కేసులు ఉన్నట్లు జిల్లా అదనపు ఎస్పీ జి.రమేష్ వెల్లడించారు. హైవేలపై ఆగి ఉన్న వాహనాలే లక్ష్యంగా అర్ధరాత్రి డీజిల్ దొంగతనాలకు పాల్పడుతున్నట్లు గుర్తించారు. నల్లగొండ పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా అదనపు ఎస్పీ జి. రమేష్ శనివారం మీడియా సమావేశంలో ఈ ముఠాకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. చాలా కాలంగా తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన రహదారుల పక్కన నిలిపి ఉంచిన లారీలు, ఇతర భారీ వాహనాల ట్యాంకుల నుండి డీజిల్ దొంగలిస్తున్నట్లు పోలీసులకు ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో నిఘా పెంచిన పోలీసులు ఆరుగురు సభ్యుల ముఠాను అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ఒకరు మైనర్ కావడం గమనార్హం. అదుపులోకి తీసుకున్న నిందితుల వద్ద నుంచి సుమారు రూ. 40 లక్షల విలువైన ఆస్తులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. 1000 లీటర్ల డీజిల్, రెండు డీసీఎం వాహనాలు, 6 మొబైల్ ఫోన్లు, దొంగతనానికి వాడే ఇతర పనిముట్లు ఉన్నాయి. ఈ ముఠా సభ్యులపై గతంలోనే 20కి పైగా కేసులు నమోదై ఉన్నట్లు అదనపు ఎస్పీ తెలిపారు. ఈ ముఠా అర్ధరాత్రి సమయాల్లో హైవేల వెంట ఆగి ఉన్న వాహనాలను గమనించి, డ్రైవర్లు నిద్రపోతున్న తరుణంలో అత్యంత వేగంగా డీజిల్ ట్యాంకుల సీల్ తొలగించి డీజిల్‌ను తమ వాహనాల్లోకి తరలించేవారు. హైవేలపై వాహనాలు నిలిపే డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

# వాటర్ బిల్లు బకాయిల పేరుతో మెసేజ్‌లు

## అప్రమత్తంగా ఉండాలన్న కమిషనర్ సజ్జన్నార్

**హైదరాబాద్,ఏప్రిల్11 :** హైదరాబాద్ నగరంలో సైబర్ నేరగాళ్లు కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్న ఘటనలు వెలుగులోకి వచ్చాయని హైదరాబాద్ కమిషనర్ వీసీ సజ్జనార్ తెలిపారు. వాటర్ బోర్డు బిల్లుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ, వారి వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలను దోచుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ మోసాలు ముఖ్యంగా హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు పేరుతో జరుగుతున్నట్లు గుర్తించామని అన్నారు. ఈ మేరకు సీపీ సజ్జనార్ సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ఓ ట్వీట్ పెట్టారు. మీ నీటి కనెక్షన్ కట్ చేస్తామంటూ వచ్చే ఫోన్ కాల్స్ లేదా మెసేజ్‌లతో భయపడవద్దని అన్నారు. సైబర్ కేటుగాళ్లు పన్నే వలలో చిక్కుకోవద్దని చెప్పారు. వాటర్ బోర్డు పేరుతో జరుగుతున్న ఈ కొత్త సైబర్ మోసాలు ప్రజలను లక్ష్యంగా చేసుకుంటారని తెలిపారు. ప్రజల భయాన్ని ఉపయోగించి వ్యక్తిగత సమాచారం, డబ్బును దోచుకునే ఈ తరహా స్కామ్‌లపై అప్రమత్తంగా ఉండటం అత్యంత అవసరమని చెప్పారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా తమ కష్టార్జితాన్ని రక్షించుకోవచ్చని పోలీసులు పేర్కొన్నారు. సైబర్ నేరగాళ్లు ముందుగా వినియోగదారులకు ఫోన్ చేసి, 'మీ వాటర్ బిల్లు బకాయి ఉందని, వెంటనే చెల్లించకపోతే కనెక్షన్ కట్ చేస్తాం' అంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారని పోలీసులు తెలిపారు. ఈ విధంగా ప్రజల్లో భయాన్ని సృష్టించి, ఒత్తిడి చేస్తున్నారని అన్నారు. ఆ తర్వాత ఒక అనుమానాస్పద లింక్‌ను పంపి, దాన్ని డౌన్‌లోడ్ చేసి ఇన్‌స్టాల్ చేయాలని సూచిస్తున్నారని చెప్పారు. ఇది అసలు అధికారిక యాప్ కాకుండా మాల్వేర్‌తో కూడిన ఫేక్ అని పోలీసులు హెచ్చరించారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ



కరీంనగర్, ఏప్రిల్ 11: ఈనెల 14న కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించనున్న డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో హాజరై పోస్టర్ ఆవిష్కరణను విజయవంతం చేశారు. ఉత్సవ కమిటీ సభాధ్యక్షులు ఎలుక ఆంజనేయులు, కార్యనిర్వాహక అధ్యక్షులు సుద్దాల లక్ష్మణ్, కాడే శంకర్, దామెర సత్యం, బోలుమల్ల సదానందం, ఈసరి రవికిరణ్, గంటల రేణుక, కొండ్రా స్వరూప, గోసికి అజయ్, గజ్జల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబా పూలే స్ఫూర్తితో ముందుకు సాగాలి: కలెక్టర్ చిత్రా మిశ్రా



కరీంనగర్, ఏప్రిల్ 11: సమాజ సంఘసంస్కర్త మహాత్మా జ్యోతిబా పూలే స్ఫూర్తితో ముందుకు సాగుతూ చదువును నమ్ముకుని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పిలుపునిచ్చారు. జ్యోతిబా పూలే జయంతిని పురస్కరించుకుని శనివారం జిల్లా కేంద్రంలోని శాతవాహన విశ్వవిద్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ చిత్రా మిశ్రాతో పాటు డీసీసీ అధ్యక్షుడు, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, ఆర్డీవో మహేశ్వర్, నగర మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి చదువు అత్యంత ముఖ్యమని, యువత చదువును నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత లక్ష్యాలు సాధించాలని సూచించారు. బాలికల విద్యకు పూలే చేసిన సేవలు అపారమని, ఆయన చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ రెండు శతాబ్దాల కిందటే విద్య ద్వారానే సమాజ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని పూలే విశ్వసించారని గుర్తుచేశారు. కుల వివక్ష, మూఢనమ్మకాల నిర్మూలనకు ఆయన చేసిన పోరాటం గొప్పదని పేర్కొన్నారు. సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ జ్ఞానం ద్వారా వ్యక్తి శక్తివంతం అవుతాడని, సావిత్రిబాయికి విద్య నేర్పించి ఉపాధ్యాయురాలిగా నిలబెట్టిన ఘనత పూలేదని అన్నారు. మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ అణగారిన వర్గాల అభ్యున్నతికి పూలే చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు. ఈ సందర్భంగా పూలే, అంబేద్కర్ ఆలోచనలపై రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కుల వివక్షపై సమరశీలి.. జ్యోతిరావు పూలే

## బడుగుల హక్కుల కోసం అలుపెరగని పోరాటం

## సుందరగిరి, ఉల్లంపల్లిలో ఘనంగా 199వ జయంతి వేడుకలు

## పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి




చిగురుమామిడి,జనత న్యూస్: సమాజంలో వేళ్లూనుకున్న కుల వివక్ష, అంటరానితనంపై గళమెత్తి, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన ధీశాలి మహాత్మా జ్యోతిరావు పూలే అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి కొనియాడారు. శనివారం చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి, సుందరగిరి గ్రామాల్లో పూలే 199వ జయంతి వేడుకలను గ్రామ సర్పంచులు జంగ శిరీష వెంకటరమణారెడ్డి, అలువల శంకర్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి,తహశీల్దార్ ముద్దసాని రమేష్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఎస్సై పృధ్వీధర్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై... పూలే దంపతుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతికి, మహిళా విద్యకు పూలే వేసిన పునాదులే నేటి సామాజిక మార్పుకు కారణమని పేర్కొన్నారు. వారి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.గ్రామాల్లో విగ్రహాలను ఏర్పాటు చేసి, పూలే స్ఫూర్తిని చాటుతున్న జేరిపోతుల బాలచందర్, సుధగోని శ్రీనివాస్‌లను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి, వారికి స్వీట్లు, పండ్లు, నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొని పూలే సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు మార్క రాజ్ కుమార్ గౌడ్,మాజీ జెడ్పీటీసీ గీకురు రవీందర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఓరుగంటి భారతిదేవి, సర్పంచులు కాటం సంపత్ రెడ్డి, కొంకట మౌనిక, ఉపసర్పంచులు మెడబోయిన రాజు, కానవేని జితేందర్,అంబేద్కర్ సంఘం నాయకులు సాంబారి కొమురయ్య, ఓయూ జేఏసీ చైర్మన్ గంపల శ్రీనివాస్, మాజీ అలయ చైర్మన్ గందె సంపత్ కుమార్,నాయకులు ఎనగందుల లక్ష్మణ్,రామోజు కృష్ణమాచారి,బాకం సంపత్ కుమార్, కొమ్ము కొమురయ్య,కాశబోయిన నర్సయ్య,శ్రీమూర్తి రమేష్, గందె సంతోష్,జీల సంపత్ కుమార్, పంచాయతీ కార్యదర్శులు గొల్లేని సంపత్, జ్యోతి,వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# 13 నుంచి 18 వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమం

## ప్రజాపాలనలో రోడ్డు భద్రతపై చైతన్యం: డిజిపి

**హైదరాబాద్,ఏప్రిల్11 :** రోడ్డు ప్రమాదాలు నివారణ చర్యల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రభుత్వంలో ఉన్న అన్ని శాఖల సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈనెల 13వ తేదీ నుంచి 18వ తేదీ వరకు అరైవ్-అలైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు మన దేశంలోనే జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు, రోడ్డు వెంట ఉన్న వారు ఎక్కువ సంఖ్యలో మృతిచెందుతున్నారని తెలిపారు.ప్రజా సంక్షేమం, భద్రతే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలు అమలుచేస్తోందని అన్నారు. గ్రామాల్లో ఉన్న ఎంపీటీసీలు, సర్పంచ్‌ల నుంచి సీఎం వరకు ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వం ఆదేశించినట్లు డీజీపీ తెలిపారు. ప్రతి గ్రామంలో రోడ్ సేఫ్టీ కమిటీని 8 నుంచి 9 మందితో ఏర్పాటు చేయాలని, దానిలో విరమణ పొందిన ఉద్యోగులు, మహిళలు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులు ఉండేలా చూడాలని సూచించారు.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com